ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

43వ వార్షికోత్సవ

ప్రత్యేక సంచిక

ఎడివిటి ఫీచర్ - చిత్తూరు

20 పేజీలు ఆగస్టు 2023

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

చిత్తూరు జిల్లా మహిళా సంఘాలకు డి.సి.సి. బ్యాంకు నీరాజనం

పొదుపు మహిళ సాధికారతే మన డి.సి.సి. బ్యాంకు ధ్యేయం

డి.సి.సి. బ్యాంకు 37 బ్రాంచీల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ. 2.00 లక్షల నుండి రూ. 20.00 లక్షల వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.

డి.సి.సి. బ్యాంకు 37 బ్రాంచీల ద్వారా పొందే ఋణముల వల్ల స్వయం సహాయక గ్రూపులకు కలుగు ప్రయోజనాలు

- ఋణములపై అత్యంత తక్కువ వడ్డీ 9% (కేవలం 75 పైసలు మాత్రమే)
- ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జెస్ లేవు
- ఎటువంటి డాక్యుమెంట్ ఛార్జెస్ లేవు
- ఎటువంటి ఇన్స్పెక్షన్ ఛార్జెస్ లేవు
- ఋణము మంజూరు సమయంలో ఋణ మొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు.
- ఎటువంటి ఇన్సూరెన్స్ పథకముల కొరకు ఒత్తిడి చేయడం జరగదు.
- కేవలం రూ. 250/- లతో పొదుపు ఖాతా ప్రారంభము చేయబడును.
- ఇతర బ్యాంకులలో ఋణం పొంది ఋణ ఖాతాను ముగించి తదుపరి డోస్ ఋణం కొరకు వెయిటింగ్‌లో ఉండి డి.సి.సి. బ్యాంకునకు మైగ్రేట్ అయ్యే గ్రూపులకు సీనియారిటీని పరిగణలోకి తీసుకొని అర్హత మేరకు ఋణ సౌకర్యం.
- పొదుపు గ్రూపులకు తెలియకుండా వారి ఖాతాల నుండి ఎటువంటి అదనపు ఛార్జెస్ వసూలు చేయబడవు.
- రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చు వడ్డీ రాయితీ మరియు ఆసరా మొత్తములు ఖాతాలోకి నేరుగా జమ చేయబడును.

పొదుపు మహిళల్లారా ! రండి మన బ్యాంకులో పొదుపు / ఋణ ఖాతా ప్రారంభించండి. మన డి.సి.సి. బ్యాంకు అందించే అద్భుతమైన ప్రయోజనాలు పొందండి మరియు ఎటువంటి అదనపు ఛార్జెస్ లేకుండా సేవలందించే సహకార బ్యాంకును ఆదరించి మిమ్మల్ని మీ యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోండి.

పూర్తి వివరములకు సంబంధిత బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించండి

Toll Free No. 180042522666

శ్రీమతి జె.యం. లిల్లి కేథరిన్
జనరల్ మేనేజర్

శ్రీ ఇ. మనోహర్ గౌడ్
ముఖ్య కార్యనిర్వహణాధికారి

శ్రీమతి యం. రెడ్డెమ్మ క్రిష్ణమూర్తి
చైర్‌పర్సన్

రైతుసేవే పరమావధి.. తక్కువ వడ్డీతో రుణాలు..

అభివృద్ధి బాటలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ రెడ్డమ్మ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఇటీవల కాలంలో అనేక సదుపాయాలు కల్పిస్తూ రైతులకు అండగా ఉంటుందని, తద్వారా లాభాలు గడించి రాష్ట్రంలోనే ఉత్తమ స్థానాన్ని నమోదు చేసుకుంటుందని డిసిఇసి బ్యాంకు చైర్‌పర్సన్ రెడ్డమ్మ తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. 100 సంవత్సరాల మైలురాయిని పూర్తి చేసుకున్న బ్యాంకుగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పేరు గడిచింది. రైతులకు, ఖాతాదారులకు సరికొత్త ఆలోచనలు అందిపుచ్చుకొని ఎనలేని సేవలు అందిస్తూ వస్తోంది. ఇది నా బార్డు ఆర్‌బిఐ వారి సూచనలు, సలహాలు సహకారాలతో రైతులకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలను అందిస్తోంది. అలాగే వినియోగదారులకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. రైతులు ఖాతాదారుల అభివద్ధి కోసం కొత్త మార్గాలను అన్వేషించి దాని ద్వారా బ్యాంకు వ్యాపార అభివద్ధికి దోహదపడే ప్రభుత్వ ప్రాతిపాదిక పథకాలు డ్వాక్రా, జేఎల్‌జి, చేనేత వంటి రుణాలు అందిస్తోంది. అలాగే ఎన్‌పిఎన్‌ను తగ్గించుకుంటూ రికవరీ నెట్‌గ్రోత్‌ను పరిశీలించి రుణాల బట్వాడా డిపాజిట్ల సేకరణ వంటి సౌకర్యాలు పెంచుకుంటూ పోతుంది. దీని కోసం ఆర్‌బిఐ, నాబార్డు వారి నిబంధనలకు లోబడి నూతన పాలసీలు ఎప్పటికప్పుడు రూపొందిస్తూ వస్తోంది.

ప్రస్తుతం బ్యాంకు చిత్తూరు జిల్లాలోని ప్రధాన కార్యాలయంతో పాటు 37శాఖల నెట్‌వర్క్‌ను కలిగిఉంది. జిల్లాలో కొత్తగా మరో 10 నూతన శాఖలను రైతుల ఖాతాదారుల సౌకర్యార్థం అందించేందుకు ప్రారంభించనుంది. జిల్లా సహకార బ్యాంకుకు అనుసంధానమైన 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఒక మార్కెటింగ్ సొసైటీ 52 వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు నగదు రుణాలను అందిస్తున్నాయి. బ్యాంకు తనాన్ని శాఖల్లో ఇంటర్నెట్ బ్యాంకింగ్ 42 ఆన్‌సెట్ ఏటీఎంలను 16 ఆఫ్‌సెట్ ఏటీఎంలో 2 మొబైల్ ఏటీఎం వ్యాన్లు ఉన్నాయి. త్వరలో 7 అప్సెట్ ఎటిఎంలు తెరవాలని ప్రతిపాదనలు ఉన్నాయి. టిసిఎస్ డిబిటితో కొత్తగా యుబిఐ మైదలైన ఆన్లైన్ సేవలను మరింత మెరుగ్గా ఖాతాదారులకు అందిస్తోంది. 64114 రూపే కేసిసి కార్డులు పంపిణీ చేయడమే కాకుండా 90శాతం కార్డులు యాక్టివేట్ చేశారు.

జిల్లా డిసిసిబి రూ.2421.05 కోట్లకు పైగా

చిత్తూరు సహకార కేంద్రబ్యాంకు

టర్నోవర్ కలిగి ఉంది. ఈ సంవత్సరం డిపాజిట్ల రూ.857.13కోట్లు ఆర్జించి డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ సీనియర్ సిటిజన్స్ పథకం కింద ఒక సంవత్సరకాల పరిమితి అంతకుమించి పొదుపు చేసిన డిపాజిట్లపై 50 శాతం అధికవడ్డీ ఇస్తోంది. ఈ డిపాజిట్‌లపై ఇన్సూరెన్స్ భద్రత సేవింగ్ ఖాతాలపై ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను బ్యాంకు తమ ఖాతాదారులకు అందిస్తోంది. అన్ని ఖాతాల్లో ప్రధాన కార్యాలయాల్లో లాకర్ సౌకర్యాలను అందిస్తోంది.

ఈ మార్చి నాటికి బ్రాంచ్‌లు, సంఘాల ద్వారా రూ.1325కోట్లకు పైగా పంట రుణాలు బట్వాడా చేశారు. సంఘాలు బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా రైతులకు స్వల్ప దీర్ఘకాలిక ఎస్టీ, అదర్స్ ఎస్‌ఎల్‌ఎఫ్ ద్వారా రుణాలు బట్వాడా వేగవంతం చేశారు. విరివిగా రుణాలు అందిస్తోంది. రైతులకు వ్యవసాయ రుణాలపై వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద రుణాలు మంజూరు చేస్తోంది. రూ.435.14కోట్లకు పైగా బంగారు నగల హామీ రుణాలు మంజూరు చేసింది. అంతేకాకుండా 44 సహకార సంఘాల ద్వారా బంగారు నగల హామీపై రూ.99.29కోట్లకు పైగా రుణాలు మంజూరు చేసింది. తద్వారా మిగిలిన సహకార సంఘాల ద్వారా కూడా బంగారం నగల హామీపై రుణాలు మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకుకు 37 బ్రాంచ్‌ల ద్వారా రూ.683.95కోట్లకు పైగా వ్యవసాయం రుణాలును మంజూరు చేస్తోంది. హౌస్ మార్టీ కేజీ, నెట్ మార్ట్‌గేజీ, హోమ్, రూరల్ హౌస్ మార్ట్‌గేజీ పర్సనల్ వ్యాపారాలకు క్యాష్ క్రెడిట్, సెక్యూర్డ్, ఓవర్ డ్రాఫ్ట్, ట్రేడర్స్ రుణాలు ఇతర వ్యవసాయతర రుణాలను ఇతర బ్యాంకులతో పోటీగా తక్కువ సమయంలో ఖాతాదారులకు అందిస్తోంది. వీటిలో చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు సఫలీకతం అవుతోంది.

1317 బ్యాంకు ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం కోసం డ్వాక్రా గ్రూపులకు రూ.116.50 కోట్లకు పైగా రుణాలు మంజూరు చేసింది. అలాగే బ్యాంకు బ్రాంచీల ద్వారా వీటికి వారి అర్హత మేరకు రెండు లక్షల నుండి 20 లక్షల వరకు 0.75 పైసలు కేవలం 9 శాతం వడ్డీతో 250 రూపాయల పొదుపు ఖాతాల్లో ఎటువంటి ప్రాసెసింగ్ డాక్యుమెంట్ చార్జీలు లేకుండా రుణాలు మంజూరు చేస్తుంది. రుణం మంజూరు సమయాల్లో రుణమొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీ, ఆసరా మొత్తం ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నారు. వ్యవసాయ యాత్రీకరణకు అవసరమయ్యే యంత్రాలు, ఉపకరణాలు ప్రతి గ్రామంలో నెలకొల్పబడిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తోంది. సహకార సంఘాలను వివిధ సేవల కోసం సింగిల్ విండోలు, ఎంఎస్‌సి అన్వర్తించి రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేసేందుకు సంఘాలను అభివద్ధి చేస్తోంది. ఉదాహరణకు సంఘాల ద్వారా మార్కెట్ ధరల కంటే తక్కువ పశుదానా, ఎరువుల విక్రయం, గోదాములు నిర్మించుట విత్తనాల సరఫరా చేయడం వంటివి చేస్తోంది. ఈ పంట పథకం ద్వారా ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తోంది.

డిసిఇసి బ్యాంకు చైర్‌పర్సన్ రెడ్డమ్మ

విజయానికి సోపానం 'విజయం'

విజయం డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు వంటి వెనుకబడిన ప్రాంతం నుంచి పోటీ పరీక్షల్లో సత్తా చాటాలంటే చాలా కష్టమనే భావన ఉండేది. దాన్ని పోగొట్టే సంకల్ప సిద్ధితో సాధ్యమని నిరూపించిన సంస్థ విజయం అని విజయం విద్యాస్థంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ కాంపిటిటివ్ సర్కిల్ 2000లో కేవలం తొమ్మిది మంది విద్యార్థులతో ప్రారంభించారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు వందల సంఖ్యలో బ్యాంకు, డిఎస్‌సి, పోలీసు ఉద్యోగాలను సాధించడంతో విజయం సంస్థ తక్కువ సమయంలోనే అత్యంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. మరిన్ని కార్యక్రమాలు మొదలు పెట్టడానికి రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చింది. కేవలం డిగ్రీ పట్టా చేతిలో పెట్టి ప్రపంచ పోటీని ఎదుర్కోమనడం అవివేకమని తేజోమూర్తి గ్రహించారు. అందుకే డిగ్రీతో పాటు నైపుణ్యశిక్షణను అందిస్తే కొత్త వ్యవస్థను సృష్టించవచ్చన్న ఆలోచనతో 2003లో విజయం డిగ్రీ కళాశాలను కేవలం 90మంది విద్యార్థులతో ప్రారంభించారు. మూడేళ్లలోనే 500మంది విద్యార్థులకు చేరడం విశేషం. అప్పటికే గట్టి పునాది వేసుకున్న ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నడుమ దూరదృష్టి, దృఢసంకల్పంతో ప్రారంభించి మూడేళ్లలోనే అనుకున్న ఫలితాలు వచ్చాయి. కేవలం మార్కులే కాకుండా వ్యక్తిగత వికాసం, సమాజంపై అవగాహన కల్పించడం, అద్భుత విద్యావిదానమని ఆయన విశ్వశించారు.

విజయం పీజీ కళాశాల 2008లో ఎంఎస్‌సి, ఎంకామ్ గ్రూపులతో ప్రారంభించారు. ఇక్కడ పాఠాంశాల బోధనతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణను తప్పనిసరి చేశారు. పోటీ పరీక్షలకు పనికొచ్చే అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లీష్, జనరల్ అవేర్‌నెస్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. తేజోమూర్తి స్వయంగా అథమెటిక్ రీజనింగ్ భోదిస్తారు. 2009 ప్రారంభమైన విజయం జూనియర్ కళాశాలల్లో కేవలం పట్టణ విద్యార్థులే కాకుండా గ్రామీణ విద్యార్థులకు సైతం విజయం తెచ్చిపెట్టే సంస్థగా మారింది. కళాశాల ప్రాంరభమైనప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి ఏడాది కనీసం రెండు కాంబినేషన్‌ల్లో ఇక్కడి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో తెచ్చుకోవడం విజయం విద్యావిధానానికి నిదర్శనం.

ఐఐటి, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలకు ఒత్తిడిలేని శిక్షణ ఇవ్వడంతో జాతీయస్థాయి ర్యాంకులు సాధించి ఈ కళాశాల జిల్లాకే తలమానికంగా మారింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రపంచ పోటీని ఎదుర్కొని స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉన్నత ఆశయంతో 2020లో విజయం బిజినెస్ స్కూల్ (ఎంబిఏ అండ్ ఎంసిఏ) ప్రారంభించారు. సామాజిక సేవాకార్యక్రమాల్లోను విజయం సంస్థ ముందంజలో ఉంది. ఎక్కడ ఏ విపత్తు జరిగినా బాధితులకు అండగా నిలుస్తూ తాామున్నామంటూ భరోసా ఇస్తోంది. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో వరదలు, తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన సమాయాల్లో ఆర్థికంగాను, వస్తువులు, వస్త్రాలు అందించి దాతృత్వాన్ని చాటుకుంది.

2003 ప్రారంభమైన డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, ఇండియన్ యూత్ రెడ్‌క్రాస్ వంటి సేవాసంస్థల్లో భాగస్వామ్యమైంది. వీరి ఆధ్వర్యంలో 2004 నుండీ ఇప్పటి వరకు 21 రక్తదాన శిబిరాలను నిర్వహించి 3,607 యూనిట్లు రక్తన్ని వివిధ బ్లడ్‌బ్యాంకులకు అందించారు. విద్యాసంస్థ ఆధ్వర్యంలో పూతలపట్టులో రూ.10లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించి గత ఆరు సంవత్సరాలుగా మండల పరిసర ప్రాంతాల ప్రజలకు రోజుకు 20వేల లీటర్ల తాగునీటిని ఉచితంగా అందిస్తోంది. చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలల్లో విశాంత్రి ప్రాంగణాన్ని నిర్మించి చిత్తూరు ఆర్‌టిసి బస్‌స్టాండ్‌ను సర్వాంగ సుందరంగా నిర్మించడంతో విజయం సంస్థ ఆర్థికతోడ్పాటును అందింస్తోంది.

విజయం సిబిఎస్‌సి పాఠశాల

శిశు విహార్‌లోని పిల్లలకు ప్రతినెలా ఆహార పదార్థాలు, మందులు 2009 నుండీ అందిస్తూ సేవాభావం చాటుకుంటోంది. విజయం విద్యాసంస్థల్లో చదువుకున్న పూర్వవిద్యార్థులు కొందరు బహులజాతి సంస్థల్లో ఉన్నత స్థానాల్లోనూ, కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, మరికొందరు స్వతంత్ర సంస్థల వ్యవస్థాపకులుగా స్థిరపడ్డం విజయం అందించిన విద్యావిధానానికి నిదర్శనం. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక సౌకర్యాలతో క్రీడాప్రాగణం, విద్యార్థుల్లో మానసిక, శారీరక సౌష్టవం కోసం తర్ఫీదు పొందిన శిక్షకులతో వివిధ క్రీడలను నేర్పిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేస్తున్నారు.

విద్యకోసం చెన్నై, బెంగుళూరు వంటి మహానగరాల వైపు మొగుచూపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు అనుగుణంగా తమ విద్యాసంస్థలు ఆర్థిక వనరులను అంచనా వేసి అందరికీ అందుబాటు ఫీజులతో కేజీ నుండీ పీజి వరకు విలువలతో కూడిన విశిష్ట ఆలోచనతో సమాజం పట్ల బాధ్యతను ప్రేరేపించే విధంగా విద్యను అందించడం విజయం విద్యాసంస్థల ప్రత్యేకత గ్రామీణస్థాయి విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడుతూ ప్రథమస్థానంలో నిలబడేందుకు సంస్థ అధ్యాపక బృందం ఈ విజయానికి కారణం సాధారణ విద్యార్థికి సైతం అద్భుత అవకాశాలు అందించే విద్యాసంస్థను పరిసర ప్రాంతాల వారు ఆదరించడం కూడా విజయం విద్యాసంస్థలకు బలం చేకూర్చిందని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి తమ విద్యాసంస్థలను ఆదరించిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయం జూనియర్ కళాశాల

క్రమశిక్షణకు కేరాఫ్ పీఈఎస్ స్కూల్

క్రీడాకారులను అభినందిస్తున్న పిఇఎస్ ఛైర్మెన్ దొరస్వామి నాయుడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆహ్లాదకర వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి బాటలు వేస్తోంది యాదమరి మండలం ఒరిగిపల్లి బెంగుళూరు- చిత్తూరు బైపాస్‌లో అత్యాధునిక నూతన భవనంలో ఏర్పాటు చేసిన పిఇఎస్ పబ్లిక్ స్కూల్. చిత్తూరు పరిసర ప్రాంతాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభిమానాన్ని చూరగొంటోంది. ఇతర విద్యాసంస్థలకు భిన్నంగా కార్పొరేట్ విద్యను తలదన్నేలా ఇక్కడి విద్యార్థులు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. దేశమంటే మట్టికాదో.... దేశమంటే మనుషులోయ్..! అన్నారో గొప్ప కవి. ఇలా పుట్టిన ఊరు కన్నతల్లితో సమానం అన్నట్లుగా తాము పుట్టిన ఊరికి గొప్ప మేలు చేయాలని ఉద్దేశంతో పిఇఎస్ విద్యాసంస్థల అధినేత ఎంఆర్ దొరస్వామి పిఇఎస్ పబ్లిక్ స్కూల్‌ను స్థాపించాలని నిర్ణయించారు.

అందులో భాగంగా చిత్తూరు పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే తలంపుతో 2014వ సంవత్సరంలో పిఇఎస్ పబ్లిక్ పాఠశాల రూపుదిద్దుకుంది. పాఠశాల పరిసర ప్రాంత విద్యార్థులకు ఫీజుల్లో 50శాతం రాయితీని కల్పిస్తున్నారు. విద్యా సంవత్సరంలో ప్రతి తరగతిలో మొదటి ఐదుస్థానాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు రూ.35లక్షలు విద్యార్థులకు ఇచ్చారు. పాఠశాల స్థాపించిన సంవత్సరం నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది. ఇంకొక్క అడుగు ముందుకేసి ఇంటర్మీడియట్ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్పొరేట్ విద్యా విధానానికి దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ పిఇఎస్ పబ్లిక్ పాఠశాల.

అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులు సులభతరంగా అర్థం చేసుకొనేలా సమాజంలో గొప్పపౌరుడిగా రాణించగలనే ఉద్దేశంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని వారి సొంత బిడ్డలా భావించి వారి బాగోగులు, ఇబ్బందులు తెలుసుకొని దానికి తగ్గట్టుగా బోధించడం వారి ప్రత్యేకత. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లు పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం మనందరి సామాజిక భద్రత. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివద్ధి మార్గంలో పయనిస్తుంది. తమ పిల్లలు బాగా చదువుకొని ఎదగాలని గొప్ప ప్రయోజకులు కావాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. అలాంటి వారి కలలను సాకారం చేయడానికి అనుకూలంగా పిఇఎస్ పబ్లిక్ పాఠశాల్లో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. కేవలం పుస్తకాల చదివే కాకుండా సంగీతం, నత్యం, యోగా వంటి వాటిల్లో విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో దాగివున్న కలలను వెలికి తీసే విధంగా

పిఇఎస్ చిత్రలేఖనం విజేతలు

చిత్రలేఖనం పోటీలు చెక్కుముకి, అబాకస్, ఒలంపియాడ్ వంటి వాటిల్లో విద్యార్థుల ప్రావిణ్యాన్ని పెంచే విధంగా శిక్షణ అందిస్తున్నారు. అలాగే క్రీడల్లోనూ పాఠశాలు రాణిస్తున్నారు.

ప్రతి సంవత్సరం పిఇఎస్ పబ్లిక్ పాఠశాల ప్రధాన వేదికగా రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పలు జిల్లాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వారి సత్తాను చాటుకుంటున్నారు. విద్యార్థులు తరగతి గదిల్లో వినే పాఠాలకు భిన్నంగా కొన్నిప్రత్యేక ప్రాంతాలను సందర్శించే సౌకర్యం కల్పిస్తున్నారు. విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంచుతున్నారు. పిల్లల్లో సజనాత్మకత పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఇస్తున్నారు. వీరిలోని నిగూడమైన జ్ఞానాన్ని వెలికి తీసే దిశగా తెలుగు భాష దినోత్సవం, జాతీయ గణిత దినోత్సవం, హిందీ దివస్, కలర్ డ్సే కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. సంస్కతి, సాంప్రదాయాల విలువలను అనుబంధాలను పెంచేవి పండుగలు సంక్రాంతి, శ్రీకష్ణాష్టమి, వినాయక చవితి, దసరా, దీపావళి వంటి పండుగలు జరుపుతున్నారు. వాటి ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నారు. అనాధ ఆశ్రయాలను సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకుని చేతనైనంత సహాయం చేయడం లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు చిన్నప్పటినుండి అలవాటు చేస్తున్నారు. ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రత చాలా అవసరం అలాంటి విలువలు నేర్పించే దిశగా పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమాలను పిఇఎస్ పబ్లిక్ పాఠశాల నిర్వహిస్తోంది.

పిఇఎస్ సేవాకార్యక్రమాలు

తాగునీరు-పారిశుధ్యానికి ప్రాధాన్యత

నగర కమిషనర్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు కార్పొరేషన్‌లో 50 డివిజన్స్ ఉన్నాయి. ముఖ్యంగా నగరంలో తాగునీరు, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని నగర కమిషనర్ డాక్టర్ అరుణ తెలిపారు. నగరాభివృద్ధిపై ప్రజాశక్తితో కమిషనర్ మాట్లాడారు. ప్రతిఇంటి నుంచి చెత్తసేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇంటింటా చెత్త సేకరణకు ప్రజలు సహకరిస్తున్నారు. యూజర్ ఛార్జీల చెల్లింపుకు సహకారం అందిస్తున్నారు. అలాగే నగర అభివృద్ధి కోసం నగరంలోని ప్రజలు ఇంటి, కులాయి పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ మేరకు పన్నులు చెల్లింపు శాతం బాగా పెరిగింది. నగర పాలక సంస్థ సిబ్బంది కృషి ఫలితంగా పన్ను చెల్లింపుదార్లు సహకారం అందిస్తున్నారు. తాగునీటి సమస్య తీరిందనే చెప్పాలి. కొన్నిచోట్ల అవసరం ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తూ నీటి కొరత లేకుండా చేస్తున్నాం.

వర్షాలు సంవృద్ధిగా కురవడంతో ఎన్‌టిఆర్ జలాశయంకు జలకళ సంతరించుకుంది. ఏటా కురుస్తున్న వర్షాలతో చిత్తూరు వాసుల నీటి సమస్య దాదాపు తీరిన్నట్లే. మరో వైపు పైపులైన్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అడవిపల్లి రిజర్వాయర్ నుంచి నీటితరలింపు జరిగితే చిత్తూరు వాసులు తాగునీటి సమస్య పూర్తిగా తీరిపోనుంది. ప్రజాప్రతినిధులు, ఛైర్‌పర్సన్, నగర పాలక సంస్థ కార్పొరేటర్ల సహకారంతో చిత్తూరు నగరంలో అనేక అభివృద్ధి చేయడం జరుగుతోంది. గంగినేని చెరువును ఆదునీకరించి గ్రీనరీని పెంచాము. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కట్టమంచి చెరువు అభివృద్ధి చేస్తున్నాం. నగర పరిధిలో రోడ్డుకు ఇరువైపులా, నగర పాలక సంస్థ కాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం జరిగింది. కౌన్సిల్ ఆమోదం మేరకు మురికి కాలువలు, సీసీరోడ్లు నిర్మాణం అవసరమైన చోట్లు చేపట్టడం జరుగుతోంది.

ఉత్తమ అధికారిణిగా అవార్డు అందుకుంటున్న నగర కమిషనర్ డాక్టర్ అరుణ

సర్వాంగ సుదరంగా గాంధీ సర్కిల్...

చిత్తూరు ఐకాన్‌గా గాంధీ సర్కిల్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతోంది. గాంధీ సర్కిల్ చుట్టూ గ్రీనరీని ఏర్పాటు చేయడంతో పాటు 50అడుగుల త్రివర్ణ పథాకం ఏర్పాటు చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. మౌలిక వసతులను కల్పించడం జరిగింది. లబ్దిదార్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది. టిక్కో ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. త్వరలో లబ్దిదార్లకు అందజేయడం జరుగుతుంది.

- డాక్టర్ అరుణ, నగర కమిషనర్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
W. నాగరాజ కుమార్
Consultant of : All Industrial Approvals, Term Loans, Project Reports, EPCG Licence, Society Registrations, Proposals, Granting etc.,
#3-88, Upstairs, Opp: Co-Operative Town Bank, Rajeev Gandhi Road, Greamspet, Chittoor.
E-mail: wnagarakumar@gmail.com

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
R. PRABHAVATHI, P.M.P
YADAMARI., Cell: 9550026743

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SREEMATHI MEDICALS
Opp: Sapthagiri Grameena Bank, YADAMARI., Cell: 9949479250

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నగరపాలక సంస్థ - చిత్తూరు

KCC Buildcon PVT. LTD.
Dedication to Quality

BGHL
DILIP BUILDCON LIMITED

MONTECARLO
Born to Achieve

KNR Constructions Limited.

"Building a Nation Not Just Roads"

R.C.No. 197539/A2/2018 Estd: 2013

VIJETHA E.M.SCHOOL

విజేత ఇంగ్లీషు మీడియం హైస్కూల్

(ఆం.ప్ర ప్రభుత్వముచే గుర్తించబడినది)

సాయినగర్ కాలనీ, తగ్గువారిపల్లి, బంగారుపాళ్యం (మం), చిత్తూరు జిల్లా - 517416

నర్సరీ నుండి 10వ తరగతి వరకు

2022-23 సం॥గాను
10వ తరగతి ఫలితాలలో 581/600
మార్కులు సాధించి మండలంలో
ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక విద్యాసంస్థ
విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

అన్ని ప్రాంతాల నుండి
బస్సు సౌకర్యం కలదు



T. PRATHIMA	A.R. NAVYASREE	M. HIMABINDHU	V. KAVYA
581/600	542/600	507/600	486/600

వివరములకు సంప్రదించండి: 9985325726, 6304265647, 7013370293

"మానవసేవే మాధవ సేవ"

శుభాకాంక్షలతో...

దయగల దాతలు
స్ఫూర్తిగా నిలవండి
వందమంది పేదలకు సాయం చేయండి
ఇతోధికంగా తోడ్పడండి
సంపాదనే ముఖ్యం కాదు...
ఆ సంపాదన సమాజ శ్రేయస్సుకు
ఉపయోగపడాలి.
అనాధలను అభాగ్యులను ఆదుకొందాం !

పి. పార్థసారథి నాయుడు
మాజీ కౌన్సిలర్, మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్,
చిత్తూరు. ఫోన్ : 9985567579

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజ పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని

బంగారుపాళ్యం

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బి. మోహన్ రెడ్డి

బి. ధనుంజయ రెడ్డి

శ్రమ జీవుల పత్రిక, కార్మిక,
కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ....
ప్రజల పక్షాన నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి,
విలేకరులకు
హృదయపూర్వక
శుభాకాంక్షలు

ఆర్. సురేష్ బాబు,
ఎం.పి.పి., యాదమరి మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

इंडियनऑयल
IndianOil

INDIAN OIL CORPORATION
Yadamari Mandal, Chittoor Dist.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

" ప్రతి అక్షరం ప్రజల పక్షం "
అనే నినాదంతో ముందుకు సాగుతూ... ప్రజా సమస్యల పరిష్కారం
కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ...
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఇవే మా శుభాకాంక్షలు.

వై. విజయ్ భాస్కర్, తహసీల్దార్,
పూతలపట్టు మండలం. చిత్తూరు జిల్లా.

వి.ఆర్.ఓ. లు మరియు కార్యాలయం సిబ్బంది

వైద్యరంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం

అపోలో యూనివర్శిటీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

అపోలో... పేరు కాదు ఓ బ్రాండ్... ఏడాదికి 5వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ దేశ విదేశాల్లో 70 హాస్పిటల్స్, 4,500 ఫార్మసీలు, 190 హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి వైద్యరంగంలో చరిత్రను సృష్టిస్తోంది. అపోలో సంస్థ ఛైర్మెన్ డాక్టర్ ప్రతాప్‌సిరెడ్డి చిత్తూరు జిల్లా వాసి కావడం గర్వకారణం. తనకు జన్మనించిన ప్రాంతానికి సేవా చేయాలనే దృఢనిశ్చయంతో అరగొండలో అత్యాధునిక సౌకర్యాలతో అరగొండ అపోలో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. వైద్యసేవలతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వంత గ్రామవాసులకు ఉచిత వైద్యసేవలతో పాటు తన సేవా కార్యక్రమాల ద్వారా చేయూతను అందిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు సమూలంగా మార్చేసిన అపోలో

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో సంస్థ లీజుకు తీసుకుంది. అపోలో సంస్థ లీజుకు తీసుకున్న తరువాత అప్పటివరకు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు ఒక్కసారిగా మారిపోయాయి. కార్పొరేట్ ఆసుపత్రి వాతావరణం సంతరించుకుంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నైపుణ్యం కలిగిన డాక్టర్లచే మెరుగైన ఉచిత వైద్యం అందిస్తున్నారు. ఇన్‌పెక్షన్స్ కోసం నూతన భవనం నిర్మించారు. గర్భతులు, బాలింతలు, చిన్న పిల్లల సంరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనం వైద్యసేవలు అందిస్తోంది. అపోలో మెడికల్ కాలేజీలో వైద్యశిక్షణ పొందుతున్న డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణం పచ్చదనం అలుముకుంది. పారిశుధ్య కార్మికుల పెంపుతో ఆసుపత్రి అవరణం పరిశుభ్రంగా రోగులకు సేవలు అందిస్తోంది.

అపోలో యూనివర్శిటీ..

చిత్తూరు మురకంబట్టు వద్ద ఏర్పాటు చేసిన అపోలో యూనివర్శిటి 2019 ఏర్పాటు చేశారు. 2021 నుండీ అడ్మిషన్లు జరుపుతోంది. ఎంతో మంది యువ డాక్టర్లను తయారు చేస్తోంది. రెండు సంవత్సరాల వ్యవధిలో 29కోర్సును యూనివర్శిటి ప్రారంభించింది. స్కూల్ ఆఫ్ హెల్త్‌సైన్సు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీతో పాటు 500 కోట్లతో రీసర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎంబిఎ హెల్త్‌కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి అపోలో వైద్యసేవలలో పనిచేసేందుకు డాక్టర్లు వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. మెడిసన్ చదువుతున్న విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంచేలా



అపోలో వైద్య సంస్థల ఛైర్మెన్ ప్రతాప్ సిరెడ్డి

అపోలో యూనివర్శిటీ నేతృత్వంలో గ్రామాల స్థితిగతులపై అవగాహన పెంచుకోవడంతోపాటు గ్రామీణ ప్రాంతవాసుల ఆరోగ్య పరిస్థితిపై సర్వేలు, హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తోంది. యుక్తవయసు బాలికలు, గర్భిణీల్లో రక్తహీనతపై అవగాహన కల్పించి ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. త్వరలో అపోలో యూనివర్శిటిలో ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటు కానుంది.

అపోలో యూనివర్శిటీ

అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ 'శ్రేష్టా హాస్పిటల్'

శ్రేష్టా హాస్పిటల్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక కొంగారెడ్డిపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనంలో ఏర్పాటు చేసిన శ్రేష్టా హాస్పిటల్ నగర వాసులతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ అనతికాలంలోనే మంచి ఆదరణ పొందుతోంది. డాక్టర్ లోకేష్ భాష్యం, డాక్టర్ షాలిని ఆధ్వర్యంలో రోగులకు మహానగరాలకు ధీటుగా మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

శ్రేష్టా ఆసుపత్రి ప్రత్యేకతలు

సర్జికల్ స్పెషాల్టి సర్వీసెస్

1. జనరల్ సర్జరీ
2. ల్యాప్రోస్కోపిక్ సర్జరీ
3. థైరాయిడ్ సర్జరీ
4. రొమ్ము సర్జరీ
5. పిత్తాశయం సర్జరీ
6. క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు
7. ప్రసూతి అండ్ గైనకాలజీ

సంతాన ప్రాప్తి సేవలు

1. సాధారణ ఆరోగ్య పరీక్షలు
2. ముందస్తు సంరక్షణ
3. గర్భ సంరక్షణ
4. సాధారణ కాన్పులు
5. సిజేరియన్ విభాగం

జిల్లా చరిత్ర ఘనం.. సమగ్రాభివృద్ధి శూన్యం...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లా 1911 ఏప్రిల్ 1 సంవత్సరంలో ఏర్పాటు అయ్యింది. అప్పటి ఉత్తరఆర్కాట్‌లో తెలుగు మాట్లాడే కొన్ని తాలూకాలు, కడప జిల్లా నుంచి మరి కొన్ని తాలూకాలు, నెల్లూరు జిల్లా నుంచి మరికొన్ని తాలూకాలు కలిపి దీన్ని ఏర్పాటు చేశారు. 2011 ఏప్రిల్ 1 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 19వ శతాబ్దపు ప్రారంభం నుంచి ఉత్తర ఆర్కాట్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉండేది. ఒక వైపు కర్ణాటకకు, మరో వైపు తమిళనాడుకు దగ్గరగా ఉండటంతో తెలుగుతోపాటు, తమిళం, కన్నడ భాషలు కూడా విస్తృతంగా వాడుతుంటారు.

దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన చోళులు, పల్లవులు, పాండ్యులు మొదలైన వారు దీన్ని తమ ఆధీనంలో ఉంచుకున్నారు. విజయనగర సామ్రాజ్యం కాలంలో చంద్రగిరి కేవలం ప్రధాన కేంద్రంగా కాక కొన్నాళ్ళు రాజధానిగా కూడా విలసిల్లింది. విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత ఇది పాలెగాళ్ళ ఆధీనంలోకి వచ్చింది. చిత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లోనే పదిమంది పాళెగాళ్ళు అధికారం చెలాయించే వాళ్ళు. ఆర్కాట్ నవాబు ఈప్రాంతాన్ని చేజిక్కించు కోవడానికి చూసినప్పుడు మైసూరు నవాబులు హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ చిత్తూరును తమ వశం చేసుకోవడానికి ప్రయత్నించారు. హైదరాలీ గుర్రంకొండ నవాబు కుమార్తె అయిన ఫకన్నిసాను వివాహం చేసుకున్నాడు. వీరికి జన్మించిన వాడే టిప్పు సుల్తాన్. రెండవ మైసూరు యుద్ధం జరుగుతుండగా చిత్తూరు దగ్గర్లోని నరసింగరాయనిపేట దగ్గర హైదరాలీ 1782 డిసెంబరు 6లో క్యాన్సర్ సోకి మరణించాడు. ఆర్కాటు నవాబుల పరిపాలనలో చిత్తూరు ఖిల్లా గానూ, దానికి మొహమ్మద్ అలీ సోదరుడు అబ్దుల్ వహబ్ ఖిల్లాదారు గానూ ఉండేవాడు. అతని దగ్గర సైనికుడుగా చేరిన హైదరాలీ తర్వాత అతన్నే ఓడించి మైసూరుకు బందీగా తీసుకుని వెళ్ళాడు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022లో ఈ జిల్లాలోని భాగాలను కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా, అన్నమయ్య జిల్లాలలో కలిపారు. ప్రస్తుతం భౌగోళికంగా చిత్తూరు జిల్లాను 4 రెవెన్యూ డివిజన్లుగా, 31 రెవెన్యూ మండలాలుగా విభజించారు. పునర్వ్యవస్థీకరణ తరువాత వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాలను నగరి రెవెన్యూ డివిజన్ నుండి చిత్తూరు రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. నరేంద్ర మోడీ మాట్లాడుతున్న నూతన భారతం నిజంగానే కొత్తది.ప్రజాస్వామ్యం రానాను నిరంకుశత్వంగా మారుతోంది. సెక్యులరిజం మెజారిటీ వాదానికి దారితీస్తోంది. 'ఒక నేత, ఒక దేశం, ఒక భాష, ఒక సంస్కృతి' వంటి ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిస్ట్ తరహా నినాదాన్ని సమాజంలో పాతుకుపోయేలా చేయాలని చూస్తున్నారు. బ్రిటీష్ పాలనను సవాలు చేయడానికి లక్షలాదిమంది సామాన్య ప్రజానీకం– పురుషులు, మహిళలు– స్వాతంత్ర్య ఉద్యమంలోకి దూకారు. ఈ పోరాటంలో వేలాదిమంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. ఆధునిక చరిత్రలో అతిపెద్ద ప్రజాఉద్యమాల్లో ఒకటైన ఈ మహా ఉద్యమంతో భారత్‌కు స్వాతంత్ర్యం లభించింది. ఈచారిత్రక పోరాటానికి... వలస పాలన నుండి విముక్తి చెంది వర్ధిల్లాపిడి, సామాజిక అణచివేత నుండి విముక్తి చెంది, మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలకు. .దేశాన్ని పాలిస్తున్న నియంతత్వ– హిందూత్వ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకంగా వుంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, పౌరగ్రూపులు హిందూత్వ– కార్పొరేట్ ప్రభుత్వంతో పోరాడేందుకు సమైక్యంగా వుండేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలి. అప్పుడే లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం.

దేశానికి స్వతంత్రం వచ్చి 76సంవత్సరాలు అవుతున్న నేటికీ చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాలకులు చేసింది శూన్యం. జిల్లాల విభజన తర్వాత చిత్తూరు జిల్లా 31 మండలాలు నియోజకవర్గం విభజన

వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

అయ్యింది. అయితే ఉమ్మడి జిల్లా ఉన్నప్పటి నుంచి ప్రస్తుతమున్న 31 మండలాల్లోనూ అభివృద్ధి లేదు. గతంలో పేరుకే చిత్తూరు జిల్లా కేంద్రమైన ఎలాంటి అభివృద్ధి లేదు. నేడు జిల్లాలో విభజన అయినా తర్వాత ఇంకా అభివృద్ధికి దూరం జరిగింది. దశాబ్దాలు అయిన హంద్రీ– నీవా, గాలేరు– నగరి వంటి సాగునీటి ప్రాజెక్టులు మోక్షం లేదు. పొలాల్లో నదీ జలాలు పారడం కలగానే మిగిలింది. సాగునీటి కోసం పాతాళంలోని జలాలను భూమిపైకి తెప్పించే ప్రయత్నంలో రైతులు ప్రజలు లక్షలు ఖర్చుపెట్టి వాళ్ళు వేసే అప్పులపాలై బలవంతంగా ఉసులు తీసుకుంటున్నారు. ప్రకృతితో పోరాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వ్యవసాయాధారిత పరిశ్రమలు కొన్నింటిని అయినా జిల్లాలో ఏర్పాటు చేస్తే చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈసమస్యలపై సిపిఎం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉంది. అయినా పాలకులు జిల్లా సమగ్రాభివృద్ధిపై దృష్టిపెట్టిన పరిస్థితి ఏమాత్రం లేదు. చిత్తూరు జిల్లాలో సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం. ప్రజాసంసామాన్ని పూర్తిగా మరిచారు.

జిల్లా అన్ని రకాలుగా వెనుకబడి ఉండడంతో కులదురహంకార హత్యలు, సామాజిక అణిచివేతలు నిరంతరం కొనసాగుతున్నాయి. మరోపక్క నిర్వాసితుల సమస్యలు, భూసమస్యలు పరిష్కారం కాక ప్రజల సతమతమవుతున్నారు. మరోపక్క జిల్లాలో ఉన్న కార్మికులు, స్కీం వర్కర్లైన అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం వీవోఏ, పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు. అసంఘటిత రంగ కార్మికులైన ఆటో, హమాలీ, బిల్డింగ్ తదితర కార్మికులకు కూడా సరైన ఉపాధి లేదు.

చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం అమ్మకం ద్వారా వచ్చే వేల కోట్ల రూపాయలను జిల్లా సమగ్ర అభివృద్ధికి ఖర్చు చేస్తే అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. కానీ పాలకులు, ప్రజాప్రతినిధుల దాని నుంచి వచ్చే ఆదాయాన్ని సొంత లాభాల కోసం వాడుకుంటున్నారు. విభజన చట్టప్రకారం వెనుకబడిన చిత్తూరు జిల్లాకు ఆర్థిక సాయంగా పదివేల కోట్లు ఇవ్వాలి. కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నిత్యం జిల్లాలో కరువుతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజలకు తాగు, సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. హంద్రీ– నీవా ప్రధాన కాలువలను పూర్తి చేసి చిత్తూరు నగరానికి సరఫరా చేసే ప్రతిపాదన పూర్తిగా మరిచారు. చిత్తూరు జిల్లా అభివృద్ధి జరగాలంటే వయా పలమనేరు– పుంగనూరు మీదుగా మదనపల్లికి కొత్త రైల్వేలైన్ వేసి రవాణా మార్గం కల్పించాలి. చిత్తూరు -తిరుపతి రైల్వే డబుల్ లైన్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. చెన్నై– బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్పు భాగంగా జిల్లాలో చిత్తూరు మొదలుకొని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం అనుసంధానం చేసి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి చేయాలి. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా జిల్లాల వ్యవసాయ రంగంలో బాగా దిగుబడి అవుతున్న టమోటా, మామిడి, బొప్పాయి, దానిమ్మ లాంటి పంటలను ఉపయోగించుకునే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు పెంచాలి. వీటితోపాటు భారీ, మధ్య తరహా పరిశ్రమలు కూడా ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలి. జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించాలి. జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. అదేవిధంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 200 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి. జిల్లాలో కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అభివృద్ధి కోసం సిపిఎం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందని ప్రజలందరూ కలిసి రావాలని సిపిఎం కోరుతున్నది.

'మట్టి' వాసన వీడని గట్టి మనిషి

'గల్లా రామచంద్ర నాయుడు'

రిటైర్మెంట్ తర్వాత పూతలపట్టు మండలం 'పేటమిట్ట' గ్రామంలో నివాసముంటున్న అమర్ రాజా పరిశ్రమల వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు గారిని పలకరించడానికి వారి ఇంటికి ఇటీవల మా పార్టీ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధు గారు, జిల్లా కార్యదర్శి నాగరాజు, నేను కలిసి వెళ్ళాం. 88 సంవత్సరాల నిండైన విగ్రహం... అదే ఆప్యాయత... ఏమాత్రం చురుకుదనం తగ్గలేదు... ఎదురుగా వచ్చి ఆప్యాయంగా పలకరించారు. ఇంట్లోకి తీసుకువెళ్లారు. తేనీటి సేవనం తర్వాత రామచంద్ర నాయుడు గారు తన జీవన ప్రస్థానాన్ని వివరించారు. భోజనానంతరం... ఇంత దూరం వచ్చారు... మా ఊరు చూద్దురు... రండని మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తను పుట్టి, పెరిగిన ఊరు, తను నిర్మించిన పరిశ్రమలు, స్కూలు, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర సంస్థలన్నీ దగ్గరుండి చూపారు

ప్రతిచోట, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరిస్తూ, వారి సిబ్బందికి మమ్మల్ని పరిచయం చేస్తూ, మా ప్రశ్నలకు సమాధానం చెబుతూ 88 సంవత్సరాల వయసులో మూడున్నర గంటలపాటు కంటిన్యూగా మాతో ఉన్నారు. ఈ వయసులో ఇంతటి ఓపిక, సత్తువ ఎలా ఉన్నాయని 76 సంవత్సరాల వయసున్న మా మధుగారు నాయుడి గారిని ప్రశ్నించారు. పనిలోనే నాకు విశ్రాంతి ఉందని నవ్వుతూ సమాధానమిచ్చారు.

రామచంద్ర నాయుడు గారితో నాకు 25 ఏళ్ళుగా పరిచయం ఉంది. ఆయన ఒక 'విజ్ఞాన గని' ఏ విషయమైనా సమగ్రంగా మాట్లాడగలిగిన సామర్థ్యం కలిగిన మనిషి. అధ్యయనశీలి, ఆయనతో మాట్లాడినంత సేపు అనేక విషయాలు మనం నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఎక్కువ సందర్భాల్లో ఆయనతో సంభాషించినా, వారి గురించి లోతుగా తెలిసిన విషయాలు తక్కువే. ఇతరులు చెబుతున్నప్పుడు విన్న విషయాలు మినహా స్వయంగా తన జీవన ప్రస్థానం గురించి వారే చెప్పినప్పుడు ఒకింత ఆశ్చర్యం కలిగింది. ఈ భేటీలో తెలుసుకున్న విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఒక మనిషి ఇంతలా చేయగలరా? ఇన్ని విజయాలు అందుకోగలరా? అనే అనుమానం కలుగుతుంది. వారు చెప్పిన విషయాల్ని మీతో వివరంగా పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ వ్యాసం రాస్తున్నాను.

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో 'పేట మిట్ట' అనేది ఒక కుగ్రామం. 25 ఇండ్లు కూడా లేని ఒక మారుమూల గ్రామంలో గంగులప్ప నాయుడు, మంగమ్మ దంపతులకు జన్మించిన సంతానం రామచంద్ర నాయుడు. పేటమిట్ట లో హైస్కూల్ చదువు చదివిన మొట్టమొదటి వ్యక్తి ఈయనే. ఈ చదువు కోసం ఏడు మైళ్ళునడిచి స్కూలుకు వెళ్లేవారు. కాలేజీ చదువులకు ఇదే రకంగా కష్టపడ్డారు. పశువులు మేపటం నుంచి వ్యవసాయ పనులు చేయడం వరకు అత్యంత సామాన్యుడిగా జీవనం సాగించారు. స్వాతంత్ర సమరయోధుడు తవనంపల్లె మండలం 'దిగువమాఘం'కు చెందిన రాజగోపాల్ నాయుడు గారి కుమార్తె గల్లా అరుణకుమారిని వీరు వివాహం చేసుకున్నారు. రాజగోపాల్ నాయుడు తనకు ఎంతో స్ఫూర్తి నిచ్చారని చెబుతారు.

అమెరికాలో మంచి ఉద్యోగాన్ని, సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలి 49 సంవత్సరాల వయసులో... తన నేలకు ఏదో చేద్దామన్న పట్టుదలతో తిరిగి చిత్తూరు జిల్లాలో రామచంద్ర నాయుడు అడుగు పెట్టారు. ఎందుకు కొరగాని బీడు భూములను ప్రభుత్వం నుంచి పొంది 1984వ సంవత్సరంలో తిరుపతి కరకంబాడిలో కనీసం ఫోన్ సౌకర్యం కూడా లేని ప్రాంతంలో అమరరాజా పరిశ్రమని ప్రారంభించారు. తన అత్త అమరావతి, మామ రాజగోపాల్ నాయుడుల పేర్లు కలిసేలా అమరరాజను వారు స్థాపించారు. పరిశ్రమ ప్రారంభం నుంచి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నిలబెట్టారు. ప్రస్తుతం కరకంబాడి పరిశ్రమలో 6,800 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దేశ విదేశాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ, తన ప్రస్థానాన్ని విస్తరింప చేసుకుంటూ ఆయన పారిశ్రామిక రంగంలో బలమైన శక్తిగా ఎదిగారు. తన పరిశ్రమలలో ఉద్యోగులు స్థానికులే ఉండాలని నిర్ణయించుకోవటం వీరి ప్రత్యేకత.

ఆఖరుకు సాంకేతిక నైపుణ్యతను సైతం... ఏమీ తెలియని వారికి నేర్పించి, విదేశాలకు పంపి ట్రైనింగ్ ఇప్పించి మరీ స్థానికులను వినియోగించుకున్నారు. ఎంత ఇబ్బంది ఏర్పడినా బయటి వాళ్లను తీసుకొని రాలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. తరువాతి కాలంలో తనకు జన్మనిచ్చిన పేట మిట్టలో ప్లాస్టిక్ ఉపకరణాల తయారీ కేంద్రం, బోల్టులు, నట్లు తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 1100 మందికి ఇక్కడ ఉపాధి కల్పించారు. తనలాగా తన గ్రామస్తులు చదువు కోసం ఇబ్బంది పడకూడదని 'మంగళ్ విద్యాలయాన్ని' స్థాపించారు. తన తల్లి మంగమ్మ, తండ్రి గంగులప్ప నాయుడుల పేర్లు కలిసి వచ్చేలా మంగళ్ విద్యాలయాన్ని ప్రారంభించారు. మంగళ్ సీబీఎస్ఈ విద్యాలయంలో ప్రస్తుతం 2300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఇక్కడ చదువు చెబుతున్నారు. సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారు. అమ్మాయిలకు హాస్టల్ వసతి ఉంది. 'పేటమిట్ట' చుట్టుపక్కల 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఈ విద్యాలయం ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఇలాంటి స్కూళ్లే మరో రెండు కరకం బాడిలో, దిగువమాఘంలో నిర్వహిస్తూ ఉండడం విశేషం.

ఈ ఊర్లోనే 'మల్టీ స్కిల్' టెక్నీషియన్ సెంటర్ ఉంది. ఈ కేంద్రంలో పదవ తరగతి ఫెయిల్, పాస్ అయినవారికి ప్రతినెలా 70 నుంచి 80 మందికి అడ్మిషన్లు ఇస్తున్నారు. మూడు సంవత్సరాలపాటు ట్రైనింగ్ ఉంటుంది. స్టైఫండ్ ఇస్తున్నారు. ట్రైనింగ్ పూర్తయిన తర్వాత వీరికి తమ పరిశ్రమలలోనే ఉపాధి కల్పిస్తున్నారు. వద్దనుకున్న వారు బయట కూడా ఉపాధి పొందవచ్చు. 15 దేశాలు, దేశీయంగా కోయంబత్తూర్ లోని జీడి నాయుడు పిఎస్ జి కళాశాల, టీవీ సుందరం మోటార్స్ లాంటి అత్యున్నత స్కిల్ సెంటర్లను పరిశీలన చేసి ఈ కేంద్రాన్ని రూపొందించారు. ఐటి చెన్నైలో సైతం లేని సౌకర్యాలు ఇక్కడ ఉండటం చూసి ఐఐటి తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ గతంలో ప్రశంసించారు. ఇలాంటి మరొక కేంద్రాన్ని దిగువమాఘంలో ప్రారంభిస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఉద్యోగులుగా అమరరాజలో స్థిరపడటమే కాకుండా ప్రతి ఏడాది పది బందాలుగా ఏర్పడి అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటూ తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారు. వీరికి అవసరమైన విమాన టికెట్లు, రాను, పోను ఖర్చులు మొత్తం పరిశ్రమ నుంచే భరిస్తున్నారు. ఇప్పటికే జపాన్, చైనా, ఫిలిప్పీయన్స్, ఇండోనేషియా, సింగపూర్ తదితర దేశాల్లో వీరు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి అవార్డులు గెలుచుకున్నారు. గత ఎన్నో ఏళ్లుగా పోటీలలో ప్రథమ స్థానం పొందుతూనే ఉన్నారు.

తన అత్తగారి ఊరు దిగువమాఘంలో అమరరాజా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమని ప్రారంభించారు. ఇందులో 85 శాతం మహిళలే ఉంటారు. 400 మందికి పైగా పని చేస్తున్నారు. తేనెపల్లి వద్ద 'గల్లా ఫుడ్స్' పరిశ్రమలో 'పల్ప్' (పండ్ల గుజ్జు) పరిశ్రమ నడుస్తున్నది. 45 దేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు చేస్తున్నారు. ఇందులో 300 మంది పనిచేస్తున్నారు. కోకా- కోలా సంస్థ 'మాజా' డ్రింక్ ఇక్కడే తయారవుతుంది. ఇక్కడి మంగళ్ ఇండస్ట్రీలో 600 మంది పని చేస్తున్నారు. బంగారుపాళెం నూనుగుండ్లపల్లి వద్ద అమర్ రాజ గ్రోత్ కారిడార్ లో ప్లాస్టిక్ కాంపోనెంట్ పరిశ్రమతో పాటు, ద్విచక్ర వాహనాలకు బ్యాటరీ తయారీ యూనిట్, ఇన్వర్టర్లకు బ్యాటరీ యూనిట్, యూపీఎస్ లకు బ్యాటరీ తయారీ యూనిట్, 4 చక్రాల వాహనాలకు బ్యాటరీ తయారీ యూనిట్లు రెండు, కాలుష్య నివారణకు బ్యాటరీ ప్లేట్ల తయారీ యూనిట్లు ఉన్నాయి. 5800 మంది ఇక్కడ పనిచేస్తున్నారు.

1984లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తిరుపతి కరకంబాడిలో పరిశ్రమ ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నేటి వరకు ఎవరు అధికారంలో ఉన్నా ఈ యాజమాన్యానికి సహకరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే వీరి పట్ల సానుకూలంగా వ్యవహరించడం లేదని అర్థం అయింది. ఈ కారణంగా పదివేల కోట్ల పెట్టుబడి, పదివేల మందికి ఉపాధి కల్పించే భారీ పరిశ్రమ తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాకు తరలిపోయింది. విద్యుత్ వాహనాలకు సెల్స్, బ్యాటరీలు తయారు చేసే ఈ పరిశ్రమ చిత్తూరు జిల్లాలో ఉండి ఉంటే ఇక్కడి వారికి ఎంతగానో ఉపయోగపడి ఉండేది. ప్రభుత్వాధినేత మూర్ఖత్వం కారణంగా పరిశ్రమ తరలిపోవడం బాధాకరం.

అలాగే బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమ తమిళనాడు రాష్ట్రంలోని రాణీపేటలో ప్రారంభించారు. 200 మంది ఇక్కడ పని చేస్తుంటారు. ఇవన్నీ ఒక ఎత్తయితే రామచంద్ర నాయుడు తన సొంత ఊరు 'పేటమిట్ట' ప్రజలకు చేసిన సాయం మరువలేనిది. ఒకనాడు కరెంటుకు కూడా నోచుకోని కుగ్రామం... నేడు పట్టణంగా మారిపోయింది. సొంతంగా పంచాయతీ ఏర్పడింది. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అన్ని హంగులు కల్పించడంతో పది పడకల ఆసుపత్రిగా మారింది. ఆసుపత్రి అంటే తెలియని పేటమిట్ట గ్రామానికి చుట్టుపక్కల 50 గ్రామాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు.

ఈ చిన్న గ్రామంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారు. ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు ఉన్నాయి. మంచి స్కూలు ఉంది. ఆలయం, కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుతున్నది. 24 గంటలు మంచినీళ్లతో ఆ గ్రామ రూపురేఖలే మారిపోయాయి...తాను పుట్టిన ఇంటిని రామచంద్ర నాయుడు చూపుతూ గల్లా కుటుంబీకులు 16 మంది ఈ ఇంట్లోనే పురుడు పోసుకున్నారని ఓ పాత పాడుబడ్డ ఇంటిని చూపారు. ఆ ఇంటిని పదిలపరుస్తూ ఓ జ్ఞాపకంగా మార్చబోతున్నట్టు చెప్పారు.

గ్రామం చుట్టూ... నీటి వధాను అరికట్టడానికి, వర్షపునీటిని సైతం వినియోగించుకోవడానికి చెక్ డ్యామ్ లను నిర్మించారు. పైన పేర్కొన్నవి.. ఏవీ... ప్రభుత్వానికి సంబంధం లేకుండా తమ సొంత నిధులతో గ్రామానికి నాయుడు ఖర్చు చేశారు. 'పేటమిట్ట' లోని ప్రతి ఇంటిలో ఇప్పుడు ఉద్యోగులు, ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులు, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, చదువుకుంటున్న వారు అనేకమంది ఉన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఒక ఉన్నత స్థానానికి ఎదిగిన ఓ మనిషి .... చేసిన కషి ఫలితంగా 'పేటమిట్ట' గ్రామం అంతర్జాతీయంగా ప్రశంసలు పొందుతున్నది. ఈ ఫలితాలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషం కలుగుతుందని రామచంద్ర నాయుడు గారు చెప్పుకొచ్చారు.

వేలకోట్ల పారిశ్రామిక సామ్రాజ్యానికి అధిపతిగా...మాజీ మంత్రికి భర్తగా...ఓ పార్లమెంటు సభ్యుడికి తండ్రిగా...కించిత్ గర్వం కూడా ఎక్కడా ఆయనలో తొణికిసలాడదు. పైగా.... పేటమిట్టకు మేము వెళ్లే సమయానికి 'పండుగాడ'ని తన చిన్ననాటి స్నేహితునితో రామచంద్ర నాయుడు ముచ్చటిస్తున్నారు. తనకంటే వయసులో చిన్నయినా.. పండూ అనే పెద్దాయన ఈయనకంటే పెద్ద మనిషిలా కనిపించారు. ఏమీ చదువుకోని 'మామూలు మట్టి మనిషిలా' ఉన్న ఆయనతో ఈయన ఎంతో ఆత్మీయంగా మాట్లాడటం కనిపించింది. తను ఏ స్థాయిలో ఉన్నా తన మట్టి వాసనను మర్చిపోకుండా ఇప్పటికీ ప్రతిరోజూ వాకింగ్ కు వెళ్లటం... తన చిన్ననాటి స్నేహితులతో మాట్లాడటం... ప్రతి ఇంటితో సంబంధం కలిగి ఉండడం... వాకింగ్ కి వెళ్లి తమ 'పశువులు కొట్టం' దగ్గర కాలక్షేపం చేసే గల్లా రామచంద్ర నాయుడు లాంటి మనుషుల అవసరం ఈ సమాజానికి ఎంతగానో ఉంది...

(కందారపు మురళి, సిపిఎం నేత, తిరుపతి)

PRAKASAM VIDYALAYA
ESTD:1979
LEARN AND SHINE
ప్రకాశం
విద్యాలయ
Sri T.N. Sampath,
M.A., B.Com., B.Ed., LL.B.,
Founder
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
2023 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు
ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు (ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఇంగ్లీషు మీడియం స్కూల్)
సి.సి.యస్. కాలనీ, 75 దొడ్డిపల్లె, మురుకంబట్టు, చిత్తూరు
S. VARSHITHA 584/600
S. HARSHITH 575/600
M.S. BHAVYA SREE 574/600
S.H. HEENA KOWSAR 569/600
A.J. PUNITHA 568/600
విద్యా సేవలో 45 సంవత్సరాలు పూర్తి చేసుకొని గ్రామీణ ప్రాంత సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ అత్యుత్తమ, రాష్ట్రస్థాయి గ్రేడింగులతో ఉత్తమ బోధనాపద్ధతులతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో ఉన్నత క్రమశిక్షణతో విజయపథంలో ప్రకాశిస్తున్న మన సంస్థ 'ప్రకాశం విద్యాలయ'
వాహన సౌకర్యం కలదు
Sri T.S. Sandeeep, M.Tech., B.Ed.,
Correspondent, Cell: 9963827071, 9989476827, 9441573430

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని
స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆరణి శ్రీనివాసులు
ఎమ్మెల్యే, చిత్తూరు నియోజకవర్గం
ఎమ్.ఎస్. బాబునాయుడు,
జడ్.పి.టి.సి. చిత్తూరు మండలం.
ఎమ్.సి. విజయానంద రెడ్డి,
ఎపిఎస్ఆర్‌టిసి వైస్ ఛైర్మన్, చిత్తూరు

ప్రజాశక్తి తొలి సంపాదకుడు మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధకాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45వరకూ సంపాదకులుగా పనిచేశారు.1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించారు. నవశక్తి, ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది.



నాడు- నేడుతో..

పాఠశాల రూపురేఖల్లో మార్పు

- ప్రభుత్వ బడులపై పెరుగుతున్న ఆసక్తి
- వెంకట రమణారెడ్డి సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్

వెంకటరమణారెడ్డి, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నాడు-నేడుతో చిత్తూరు, తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ బడుల రూపురేఖల్లో సమగ్ర మార్పులతో నాడు- నేడు మొదటి, రెండ దశల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖల్లో మార్పులు వచ్చాయి. అమ్మఒడితో ప్రభుత్వ బడుల్లో చేరేవారి సంఖ్య పెరిగింది. గతేడాది వేల మంది ప్రభుత్వ బడుల్లో ప్రైవేట్ పాఠశాల నుండీ చేరారు. ఈ ఏడాది కూడా భారీ విద్యార్థుల ప్రభుత్వ బడుల్లో చేరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఫలితంగా విద్యవ్యవస్థలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అమ్మఒడి, నాడు- నేడు, గోరుముద్ద, జనగన్న విద్యాకానుక వంటి పథకాలను అమలు చేస్తోంది.

జగన్న అమ్మఒడి పథకం కింద 2022- 23లో 1,53,345 మంది తల్లుల ఖాతాల్లో ఒక్కోకరికి రూ.15వేలు చొప్పున రూ.229 కోట్లు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం జరిగింది. నాడు- నేడు కింద రూ.450 కోట్లతో రెండోదశలో పనులు చేపట్టి పురోగతిలో ఉన్నాయి. 1,180 పాఠశాలలు, 30 జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వ భవనాలు మరమ్మతులు, ఆధునీకరణ చేయుటకు, కార్పొరేట్ స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు తల్లిదండ్రుల కమిటీ ద్వారా అత్యంత నాణ్యతతో పనులు చేపడుతున్నాం. 441 పాఠశాలల్లో రూ.208కోట్లు ఖర్చు చేసి 1,635 తరగతి గదుల నిర్మాణం జరుగుతోంది. 269 అంగన్వాడీ కేంద్రాలను ఫ్రీపౌండేషన్ స్కూల్స్‌గా అభివృద్ధి చేస్తున్నాం. జగన్న గోరుముద్ద కింద 2,461 పాఠశాలల్లో ఉన్న 1,63,704మంది పిల్లలకు నాణ్యమైన పోషకాహారంతో మధ్యాహ్న భోజనం పథకం అందిస్తున్నాం. ఈ ఏడాది రూ.41,8కోట్లు వెచ్చించి రూ.1,67,154 మంది విద్యార్థులకు జగన్న కిట్లను సరఫరా చేశాం. జిల్లాలో 8 కెజిబివిలు, 5 మోడల్ స్కూల్స్‌లో అనగారిన, వెనుబడిన తరగతులకు చెందిన ఆడపిల్లలు, తల్లిదండ్రులను కొల్పొన 2,492 మంది ఆడపిల్లలకు విద్యను అందిస్తున్నాం.

- వెంకటరమణారెడ్డి, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్

24 గంటలూ రోగులకు అందుబాటులో

'ఇందిరా హాస్పిటల్'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

దయాబెటిక్ రోగులకు, అత్యవసర వైద్యసేవలకు 24గంటలూ అందుబాటులో ఉంటుంటోంది చిత్తూరు గాంధీరోడ్డులోని ఇందిరా హాస్పిటల్. దయాబెటిక్ రోగుల కోసం చిత్తూరులో అనుభవం కలిగిన వైద్యులచే వైద్యం అందిస్తున్నారు. డాక్టర్.లివిజ జనరల్ ఫిజిషయన్ అండ్ దయాబెటాలజిస్ట్ ఎస్ఆర్ అపోలో చిత్తూరు. మరియు డాక్టర్ జి.సురేష్ జనరల్ ఫిజిషియన్ అండ్ ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ నిపుణులు 24/7 అందుబాటులో ఉంటారు. చిత్తూరు నగరంతో పాటు పరిసర మండలాల్లోని దయాబెటిక్ రోగులకు, అత్యవసర వైద్యసేవల కోసం ఇందిరా ఆసుపత్రిని ఆశ్రయించవచ్చు.

ఇందిరా ఆసుపత్రి ప్రత్యేకతలు

1. షుగర్, రక్తపోటు (బిపి), థైరాయిడ్.
2. జ్వరం (మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కోవిడ్)
3. పాయిజన్ కేసులు, పాము కాటు, తేలు కాటు, కుక్కకాటు.
4. బర్నింగ్, వడదెబ్బ, అలసట/ నీరసం
5. అన్ని రకముల గుండె సంబంధిత వ్యాధులు (ఛాతినొప్పి గుండెపోటు, గుండె దడ, హార్ట్ ఫెయిల్యూర్)
6. కాలేయం, కడుపు, ప్లీహం మరియు ప్రేగు సంబంధిత వ్యాధులు.
7. తలనొప్పి (మైగ్రెయిన్) పక్షవాతం, తల తిరగడం, మూర్ఛవ్యాధి, నరాల బలహీనత, స్పృహ కోల్పోవటం, అరికాలు మంటలు.
8. దీర్ఘకాలిక నొప్పులు (ఆర్థ్రైటిస్, మెడనొప్పి, నడుము నొప్పి, స్పాండైలోసిస్)
9. రక్తహీనత, కామెర్లు, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్
10. అన్ని రకాల చిన్నపిల్లల జబ్బులు చూడబడును.
11. ఓబిజి కేసులు (పిసిఒడి, అధిక రక్తస్రావం, గర్భకోశ ఇన్ఫెక్షన్, గర్భపరీక్షలు)
12. చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్.
13. 24/7 స్పెషలిస్టు డాక్టర్స్, ల్యాబ్ అండ్ ఫార్మసీ.
13. 20 పడకల ఆసుపత్రి, ఐసియు అండ్ జనరల్‌వార్డు.

ఇందిరా ఆసుపత్రి వైద్య సిబ్బంది

విద్యార్థుల అభివృద్ధే ధ్యేయం

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవనజ్యోతి
ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సమాజ సమగ్రాభివద్ధికి తోడ్పడటంలో విద్యాసంస్థలు కీలకపాత్ర పోషిస్తాయి. అలాంటి కోవలో నాణ్యమైన విద్యను అందించి మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యను అందించిన చిత్తూరు జిల్లాలోనే విద్యాసంస్థ పాపదేసి వెంకటకష్ణమ నాయుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పివికెయన్). విభిన్న శ్రేణి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌తో కళాశాల అంకితమైన అధ్యాపకుల మేధోత్పాదకత విమర్శనాత్మక, ఆలోచన దక్పథంతో విద్యార్థులను ప్రోత్సహిస్తారు. కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా కార్యకలాపాలు, ఎన్ఎస్-ఎస్, ఎన్‌సిసి ఉమెన్స్ ఎంప్వర్‌మ్మెంట్ లాంటి వివిధ క్లబ్బులతో కూడిన శక్తివంతమైన క్యాంపస్ జీవితాన్ని విద్యార్థులకు అందించడమే కాకుండా సమగ్ర అభివద్ధికి భరోసా ఇస్తోంది.

ఆధునిక తరగతి గదులు, విశాలమైన ల్యాబ్‌లు, విస్తతమైన లైబ్రరీతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాల అభ్యాస అనుభవాన్ని పివికేఎన్ ప్రభుత్వ కళాశాల అందిస్తోంది. పరిశ్రమలు, స్థానిక కమ్యూనిటీతో బలమైన అనుబంధాలను కొనసాగిస్తూ పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్లు, వర్క్‌షాప్‌లు అతిథి ఉపన్యాసాల ద్వారా ప్రాక్టికల్స్ ఎక్స్‌పోజర్స్‌ను అందిస్తోంది. ఇది వాస్తవప్రపంచ సవాళ్లు అవకాశాల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో కళాశాలలో విద్యాభివద్ధి కార్యక్రమాలపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవనజ్యోతి తో ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ..

ప్రజాశక్తి : పివికెయన్ ప్రభుత్వ కళాశాల అటానమస్ ఎంత వరకు ఉపయోగం?

ప్రిన్సిపాల్: ప్రభుత్వ కళాశాల ఉన్నత విద్య అధికారులచే నిర్దేశించబడిన నియమనిబంధనల ప్రకారం విస్తత మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రతిపత్తితో పనిచేస్తోంది. దీనివలన ఆధునికవిద్య అవకాశాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడానికి నవీకరించడానికి సాధ్యమవుతుంది. విద్యార్థులకు అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించడానికి, వినూత్న బోధన పద్ధతులు, అత్యాధునిక పరిశోధన అవకాశాలు సమగ్ర నైపుణ్య అభివద్ధి కార్యక్రమాలను అందించడంపై మరింత దష్టిపెట్టవచ్చు. దీనివలన విద్యాపరంగా కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న విద్యార్థుల తరాన్ని రూపొందించవచ్చు.

ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవన జ్యోతి

ప్రజాశక్తి : పూర్వవిద్యార్థుల సహకారం ఎలా ఉంది?

ప్రిన్సిపాల్: మా కళాశాల్లో విద్యను అభ్యసించి రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాల్లో ఉన్నతస్థితిలో ఉన్నవారు అనేకమంది ఉన్నారు. కళాశాల అభివద్ధిలో వారు చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

ప్రజాశక్తి: పివికేఎన్ కళాశాల విద్యానైపుణానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. అలాంటి ఉన్నత ప్రమాణాలను సాధించడానికి మీరు ఏఏ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు?

ప్రిన్సిపాల్: అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల మా నిబద్ధత, అంకితభావంతో నాణ్యమైన విద్యను బోధించే అధ్యాపకులు మావద్ద ఉన్నారు. అధ్యాపకుల్లో ఉన్న పరిశోధన, ఆవిష్కరణల పట్ల ఆసక్తి, విద్యార్థులకు ప్రేరణగా ఉంటుంది. అలాగే సంపూర్ణవిద్యను, ఆచరణాత్మక అనుభవాలు పాఠ్యాతేర కార్యక్రమలతో తరగతి గది అభ్యాసాన్ని మిలితం చేస్తాము. ఈ విధానం వాస్తవ ప్రపంచంలోని సవాళ్ళకు సిద్ధంగా ఉన్న వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపకరిస్తుంది. విశాలమైన క్రీడామైదానం, సైకిల్ స్టాండ్, క్యాంటీన్, అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉండే లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి.

ప్రజాశక్తి: విద్యలో పరిశోధన ఆవిష్కరణలు చాలా కీలకమైనవి. మీ కళాశాల పాల్గొన్న ఏవైనా ఇలాంటివి పరిశోధనా ప్రాజెక్టులు లేదా సహకారాల గురించి మీరు చెప్పగలరా?

ప్రిన్సిపాల్ : కచ్చితంగా సామాజిక సవాలను పరిష్కరించే పరిశోధనలో పాల్గొనడానికి మా అధ్యాపకులు విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తారు. ముఖ్యంగా సిఎస్‌పి (కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు) దీనివలన విద్యార్థులకు ఇంటింటి సర్వేతో పాటు సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ సిఎస్‌పి ప్రాజెక్ట్ వలన విద్యార్థులను చైతన్యపరిచేందుకు ఉపయోగపడుతుంది. వాస్తవ ప్రపంచ సమస్యలను తరగతి గది పరిజ్ఞానాన్ని వర్తింప చేయడానికి మా విద్యార్థులకు ఊతమిస్తోంది.

ప్రజాశక్తి: పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల కొత్త శిఖరాలను నడిపించేందుకు విద్యార్థులకు విద్యాభివద్ధికి సాంకేతికతను ఎలా ఉపయోగిస్తున్నారు?

ప్రిన్సిపాల్: నేటి విద్యారంగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవడం చాలా కీలకం. మా తరగతి గది బోధనకు అసైన్మెట్లు చర్చల కోసం బోధన పద్ధతుల్లో డిజిటల్ వర్చువల్ క్లాసులను వినియోగిస్తున్నాం. మేము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంతర్జాతీయ సంస్థలతో సహకారాన్ని కూడా ప్రారంభించాం. ఇలా సాంకేతికతను ఉపయోగించడం ద్వారా డిజిటల్ యుగం కోసం మా విద్యార్థులను సిద్ధం పరుస్తున్నాం.

ప్రజాశక్తి: విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు ఐక్యంగా ఉండటానికి మీరు చేపట్టబోయే కార్యక్రమాలు ఏమిటి?

ప్రిన్సిపాల్: అవగాహన ఐక్యతను పెంపొందించేందుకు సాంస్కృతి కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌ల ద్వారా సమైక్యంగా ఉంటారు. గత ఏడ ఆగస్టు 15 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు ఆజాదికా అమత్ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాం. సమైక్యత ర్యాలీలను చేపట్టాం. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి లాంటి సేవాకార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నాము. ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరాల్లో భాగంగా పివికేఎన్ విద్యార్థులు కోయంబత్తూరు, దార్వాడ, మైసూరు, మనాలి, కేరళ లాంటి ప్రదేశాలకు వెళ్లి కళాశాలకు వన్నే తెచ్చారు. అలాగే క్రీడలకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నాం. సాఫ్ట్‌బాల్‌లో జాతీయస్థాయిలో విజేతలుగా మా విద్యార్థిని నిలిచింది. అలాగే ఎన్‌సిసి శిక్షణ వలన మా విద్యార్థులు ఆర్మీ, పోలీస్ నియామకాల్లో విజయం సాధిస్తున్నారు.

ప్రజాశక్తి: విద్యార్థులకు ఉపాధిని పెంచడానికి కళాశాల ఎలాంటి కార్యక్రమాలు చేపడుతోంది?

ప్రిన్సిపాల్: ప్రభుత్వ కళాశాల వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పరిశ్రమల సహకారంతో ఉపాధిని కల్పిస్తున్నాం. ఇంటర్‌షిప్పు, ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యం నెలకొల్పుతున్నాం. పరిశ్రమల నిపుణులచే నిర్వహించబడే రెగ్యులర్ వర్క్‌షాప్‌లు సెమినార్లను నిర్వహించడంతోపాటు పరిశ్రమలకు అనుగుణంగా పాఠ్యాంశాలను ఆధునికరిస్తున్నాము. కెరియర్ కౌన్సిలింగ్ తో పాటు జెకెసి ద్వారా జాబ్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో విజయవంతమైన కెరియర్ల కోసం విద్యార్థులను సిద్ధం చేయడానికి సమగ్ర విధానాన్ని అమలు చేస్తున్నాం.

ప్రజాశక్తి: చక్కటి విద్యకు దోహదపడే కొన్ని పాఠ్యాంశేతర కార్యక్రమాలు సహాయ వ్యవస్థలను మీరు హైలెట్ చేయగలరా?

ప్రిన్సిపాల్: పివికెఎన్ ప్రభుత్వ కళాశాలలో విద్యా తరగతి గది నుంచి విస్తరించి ఉంటుంది. మేము మా విద్యార్థుల కోసం సమగ్ర అభివద్ధి ప్రయాణాన్ని ప్రోత్సహించడానికి క్రీడలు, కలలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల క్లబ్బులతో సహా అనేక కార్యక్రమాలను అందిస్తున్నాము. ప్రస్తుతం సైన్స్ కోర్సు 13, కామర్స్ ఏడు, ఆర్ట్స్, హ్యూమన్ రైట్స్, సోషల్ సైన్స్ ఆరు, మేనేజ్మెంట్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, యోగా, జర్నలిజం, అనువాదం లాంటి సర్టిఫికెట్ కోర్సులను నడుపుతున్నాం. ఈఏడాది రాష్ట్ర ప్రభుత్వం వివిధ సబ్జెక్టులలో హానర్స్ డిగ్రీని ప్రవేశపెట్టింది. ఈకార్యక్రమాలు వారి ప్రతిభను మెరుగుపరచుకోవడంలో సహాయపడడమే కాకుండా జట్టు కషిని, నాయకత్వం, సమయ నిర్వహణ నైపుణ్యాలను ప్రోత్సహిస్తాయి. జేకేసి, కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రం విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తోంది. విద్యాపరమైన సవాళ్లు, వ్యక్తిగత సమస్యలను అధిగమించడంలో వారిని అధ్యాపకులు సాయం చేస్తారు. ఇలాంటివి విద్యార్థులు తమ జీవితంలో అన్ని కోణాల్లో రాణించే కషి చేస్తున్నారు.

ప్రజాశక్తి: పివికెఎన్ ప్రభుత్వ కళాశాలను ఉన్నత విద్య కోసం పరిగణలోకి తీసుకొనే విద్యార్థులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు?

ప్రిన్సిపాల్: భావి విద్యార్థులు పివికేఎన్ ప్రభుత్వ కళాశాలలో కేవలం నేర్చుకునే సంస్థ మాత్రమే కాదని నేను చెప్పాలనుకుంటున్నాను. ఇది విద్యార్థుల కలల సహకారం చేసే ఓ వారి దేవాలయం వారి ప్రతిభను మెరుగుపరిచి మహోన్నత వ్యక్తులుగా రూపాంతరం అయ్యేలా చూడటం జరుగుతుంది. ఇక్కడ ఎదుగుదలతో పాటు విలువలతో సానుకూల ప్రభావం చూపేలా ప్రోత్సాహం ఉంటుంది. పాఠ్యపుస్తకాలకు మించిన విద్యకోసం వెతుకుతున్న విద్యార్థులకు వారిలో పరిపూర్ణ మార్పు దిశగా శక్తివంతం చేయడానికి పివికెఎన్ ప్రభుత్వ కళాశాల సరైన ఎంపిక.

పివికెయన్ డిగ్రీ కళాశాల

జాబ్‌కార్డు ఉన్న

అందరికీ ఉపాధి

అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల

ప్రజాశక్తి- యాదమరి: జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించబడుతుందని యాదమరి అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల తెలిపారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రజాశక్తికి వివరించారు. ఆయన మాటల్లో... మండలంలో ఉపాధి హామీ పథకం కింద 26 గ్రామపంచాయతీలో ప్రస్తుతం పనులు చేస్తున్న కుటుంబాల జాబ్ కార్డులు 4937 ఉన్నాయి. ఇందులో 1500 మంది రోజువారి ఉపాధి పనులు చేస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి యాదమరి మండలానికి 235 లక్షలు అంచనాతో ఒక లక్ష 65 వేల పని దినాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు 93 వేల పది దినాలు పూర్తి చేయడం జరిగింది 56శాతం మేర ఉపాధి కూలీలకు పనులు కల్పించాము. మండల పరిధిలో రూ.20లక్షల అంచనాలతో 52పనులు జరుగుతున్నాయి. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి మామిడి చెట్ల పెంపకం, పండ్ల తోటల పెంపకానికి 125 ఎకరాలు పండ్లతోటలు మంజూరు చేశాము. అందులో 119 ఎకరాలు మామిడి చెట్లు రైతులు నాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పండ్లు కల్పిస్తూ తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం కింద గ్రామాల్లో కమ్యూనిటీ ల్యాండ్స్ నందు నీటి నిల్వకుంటలు, క్యాటిల్ ఫండ్స్, పశువులు నీళ్లు తాగే కుంటలు, గుట్టల్లో కందకాలు, గ్రామీణ ప్రాంతా రహదారుల చెట్ల పెంపకం, ఫీడర్ ఛానల్స్, సప్లై చానల్స్, క్యాటిల్ ఫండ్స్, బండ్ ప్లాంటేషన్, మామిడి చెట్ల చుట్టూ కందకాలు, మొదలైన పనులు చేపట్టుకోవచ్చని రైతులకు సూచించాము.

గ్రామాల్లో ఉపాధి కూలీలకు ప్రతి శుక్రవారం రోజుగారి దివాస్ పేరుతో ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధి పనులను గుర్తించి పనులు చేసే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నాం. ఉపాధి పథకం కింద సన్న చిన్నకార రైతులకు ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి మామిడి చెట్ల పెంపకం సీతాఫలం అల్లినేరేడి డ్రాగన్ ఫ్రూట్స్ జామ ఉసిరి మునగ కొబ్బరి చెట్ల పెంపకం రైతులు పెంచుకోవచ్చు. మునగ పంటను పెంచేందుకు రైతులకు అర ఎకరాకు రూ.50వేలు, ఎకరాకు లక్ష రూపాయలు ఉపాధి పథకం రైతులకు బిల్లులు వెసులుబాటు ఉంది. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు వీలుంటుంది. ఉపాధి పథకం కింద వ్యవసాయ రైతులకు కావలసిన పనులు ఉపాధి కార్యాలయంలో సంప్రదించవచ్చు.

పది ఫలితాల్లో మండలం ఫస్ట్ 'విజేత'

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పది ఫలితాల్లో విజేత పాఠశాల మండల ప్రథమస్థానం సాధించినట్లు కరస్పాండెంట్ గజేంద్ర తెలిపారు. 2022-23 సంవత్సరంలో పాఠశాలకు చెందిన ప్రతిమ విద్యార్థిని 581 మార్కులతో మండలం మొదటిస్థానం సాధించిందని, గత పది సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని అనుభవం గల అంకితభావంతో కలిగిన అధ్యాపకులు చదువుల్లో వెనుకబడిన విద్యార్థులకు సాంకేతిక విద్యపై ప్రతిరోజు పిల్లలకు అవగాహన కల్పిస్తూ రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ప్రత్యేక పర్యవేక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. దీనితోపాటు ఆంగ్లంలో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, కరాటే, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉల్లాసం కలిగించేలా ఆహ్లాదకర వాతావరణంతో పాఠశాలను నడుపుతున్నట్లు తెలిపారు. శుద్ధి తాగునీరు అందిస్తూ విద్యార్థులకు ఆరోగ్యం కోసం చర్చలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుండి పాఠశాలలకు వచ్చే పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అన్ని వసతులతో పాఠశాల సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతున్నామని, మండలంలోని ఉత్తమపాఠశాలగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పిస్తున్నారని అన్నారు.

సాయంత్రం ప్రత్యేక పర్యవేక్షణ తరగతులు

ఎముకల రోగులకు అత్యాధునిక వైద్యం

'లైఫ్‌లైన్ ' ప్రత్యేకం..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎముకలు, కీళ్ళ నొప్పులకు లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ చిత్తూరు, పరిసరాల్లో ఎముకలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్న రోగులకు అత్యాధునిక వైద్యం అందిస్తోంది. డాక్టర్ గౌతమ్ కుమార్, డాక్టర్ హాసినీ గౌతమ్ కుమార్ రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యపరీక్షలు, శస్త్రచికిత్సలు చేస్తున్నారు. రోగులకు అత్యాధునిక సేవలు అందించే దిశగా సంతపేట ఆర్ఆర్‌గార్డన్ సమీపంలో లైఫ్‌లైన్ మల్టీసూపర్ స్పెషాలిటి ఆసుపత్రి విశాలమైన నూతన భవనంలో 50 పడకలతో రోగులు అందుబాటులోకి తీసుకొచ్చారు. క్యాస్‌లెస్ సౌకర్యంతోపాటు టిపిఎ ఇన్సూరెన్స్, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎముకలు, కీళ్లనొప్పుల రోగులకు అత్యాధునిక వైద్యం కోసం వేలూరు, బెంగుళూరు, చెన్నై, తిరుపతి వంటి నగరాలకు వెళ్లకుండా చిత్తూరు నగరంలోని లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారు.

'లైఫ్‌లైన్' పత్యేకతలు

1. ఒటు ప్లాంట్
2. లేజర్ ట్రీట్‌మెంట్
3. దయాలసిస్
4. ఈఎస్‌డబ్ల్యూఎల్ అండ్ కిడ్నీ స్టోన్స్
5. ట్రోమోకేర్
6. ల్యాప్రోస్కొపి సర్జరి
7. అడ్వాన్స్ ఈఎన్‌టి టీట్‌మెంట్
8. దయాబెటిక్ ఫుట్‌కేర్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
బాలికల సంక్షేమ హాస్టల్
యాదమరి, చిత్తూరు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి అభిమాని
బంగారుపాళ్యం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
పి. నాగేశ్వర రావు
మండల విద్యాశాఖాధికారి, బంగారుపాలెం (మం)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
యం.పి.డి.ఓ మరియు ఉపాధి హామీ
బంగారుపాళ్యం మండలం.

ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

పి. ఆర్ముగం, R.M.P.
మెయిన్ రోడ్డు, యాదమరి, సెల్: 9441588699



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

విద్య ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కళాశాల

A Gateway to Success
Estd : 2009

సరికొత్త ఆలోచనలతో, నూతనమైన పటిష్ట విద్యావిధానంతో అద్భుత ఫలితాలతో ఆదర్శంగా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది మా విద్య డిగ్రీ కళాశాల

COURSES OFFERED
B.Com., (C.A.), B.Sc., (M.S.C.S)
ఉన్నతమైన భవిత కోసం - ఉత్తమమైన కళాశాలలో చేరండి

విద్య వారి
యజ్ఞ సాయి జూనియర్ కాలేజ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ) సాయినగర్, యాదమరి - 517 422

COURSES:
M.P.C.+ EAMCET (E.M./T.M)
Bi.P.C + NEET (E.M./T.M)
C.E.C + CA (E.M./T.M)
M.E.C + CA (E.M./T.M)

మండలంలోని అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదు.

Dr. K. Vasu, M.Sc., M.Phil., Ph.D.,
M. Siva Kumar, B.Com., LL.B., LL.M.,

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమ జీవుల పత్రిక, కార్మిక,
కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ....
ప్రజల పక్షాన నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

టి. బాబు, పి.యం.పి., సెల్: 7780361027,
శ్రీ విఘ్నేశ్వర ప్రథమ చికిత్స కేంద్రం
జయలక్ష్మి మెడికల్స్
మెయిన్ రోడ్డు, యాదమరి, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని
స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వల్లివేడు క్రిష్ణారెడ్డి
పులిచర్ల మండలం

రాజారెడ్డి (పృథ్వీరెడ్డి)
పులిచర్ల మండలం

ఇట్లు
మీ **విక్రమ్**

ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

ప్రభు కిరణ్,
పంచాయితీ కార్యదర్శి,
పెనుమూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమ జీవుల పత్రిక, కార్మిక,
కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ....
ప్రజల పక్షాన నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

టి. మురళీధర్
జడ్.పి.టి.సి
పులిచర్ల మండలం

బి.మునీశ్వర్, మాజీ ఎం.పి.టి.సి
వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు
పులిచెర్ల మండలం

కాశిరాళ్లలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి - యాదమరి : పేద విద్యార్థులకు కాశిరాళ్ల ఉన్నత పాఠశాల, కళాశాల ఉజ్వల భవిష్యత్‌ను అందిస్తోంది. 'ప్రజాశక్తి' వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రిన్సిపాల్ ఎపి లలిత స్కూలు విశేషాలను వివరించారు. ప్రభుత్వం విద్యను ఉచితంగా అందిస్తోంది. విద్యార్థులకు ఎలాంటి ఆర్థికభారం లేదు. నాడు-నేడు ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చించి తరగతిగదులు, కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దాం. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు.

కాశిరాళ్ల కె.గొల్లపల్లి ఉన్నత పాఠశాల 1981లో 25 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు ఉన్నత పాఠశాలగా, కళాశాలగా ఆవిర్భవించింది. ప్రస్తుతం 520 మంది విద్యార్థులతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోంది. ఉపాధ్యాయుల కృషి, అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవన్నీ కలిపి పాఠశాలను విజయపతాకంలో నడిపిస్తోంది. ప్రహరీగోడల చుట్టూ దేశనాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాల పెయింటింగ్స్ విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాయి. తాగునీటి సమస్య పరిష్కారానికి ఉపాధ్యాయులందరూ కలిసి 60వేల రూపాయలతో నూతన బోరు మోటారు సమకూర్చారు. కార్పొరేట్ తరహాలో సాంకేతిక విద్యను అందిస్తున్నాం. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను అందిస్తున్నాం. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వ్యాస, వక్తృత్వ, క్రీడా, యోగా పోటీలను నిర్వహిస్తున్నాం. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చేందుకు తర్ఫీదు ఇవ్వడమే మా విజయ రహస్యం.

కనిపించని 'పొలంబడి' పథకం..!

పారని పథకం... వాడిన అన్నదాత

ప్రజాశక్తి -యాదమరి

ఎండలు నిప్పులు చెరిగినా.. వడగాలులు వేయించిన... ఉరుములు కళ్ళు ఉరిమినా... వడగండ్లు మిగిల్చిన... వరుణుడు వెక్కిరించిన... కుండపోత కుమ్మరించిన.. అదరక బెదరక చెదరక.. ఆరుగాలం అష్టకష్టాలు పడి సేద్యం చేస్తున్నాడు రైతన్న. అయితే ప్రభుత్వ పథకమైన 'పొలంబడి' పారక రైతన్న కష్టాలు తీరక అవస్థలు పడుతున్నాడు..!

ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేవారు కరువయ్యారు. అన్నదాతలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేకంగా 'పొలంబడి పిలుస్తుంది' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. వారంలో రెండు రోజుల పాటు అధికారులు గ్రామాల్లో పర్యటించి అన్నదాతలకు అవసరమైన సూచనలు అందించాల్సిన అవసరం ఉంది నియోజకవర్గంలో ఈ కార్యక్రమం పెద్దగా కనిపించడం లేదు. పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో సూచనలు ఇచ్చేవారే కరువయ్యారు.

తప్పని తిప్పలు

పూతలపట్టు నియోజకవర్గంలో ఐరాల, తవణంపల్లి, బంగారుపాళ్యం, పూతలపట్టు, యాదమరి మండలాలు ఉన్నాయి ఈ ఐదు మండలాల్లో 80 శాతం మంది రైతులు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపుగా అన్ని మండలాల్లో రైతులు వేరుశనగ ,చెరకు ,వరి పంటలనే అధికంగా వేశారు. ప్రస్తుతం వర్షాలు రైతులను ఊరిస్తున్నాయి.

పొలంబడి పిలవడం లేదు...!

రైతులు సాగు చేసిన పంటలు వివరాల గురించి వ్యవసాయం ఆధునిక పద్ధతులను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పొలం బడి పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో పలుమార్లు ఈ పథకం అమలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు చేసి నెలలు కావస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరో వైపు బోరుబావుల కింద పంటలు సాగు చేసిన రైతులకు పంటల పై చేపట్టవలసిన సస్యరక్షణ గురించి వివరించే వారే కరువయ్యారు వాస్తవానికి సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి వారిని ఆ దిశగా మళ్ళించాలి అందుకు తగ్గట్టుగా చైతన్యపరచాలి. దీనికి సరైన వేదిక పొలం పిలుస్తోంది కార్యక్రమం. వివిధ పంటలు సాగుచేసే రైతులు రసాయన ఎరువుల వాడకం గురించి దష్టి పెట్టేలా చూడాల్సి ఉంది. మరోవైపు ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి సమగ్రంగా వివరించాల్సి ఉంది. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఎక్కడా కనిపించడం లేదు.

ఎంపిసిఈఓ లను నియమించినా...!

రైతులకు సకాలంలో సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎం పీ ఈవో ల ను నియమించింది . గ్రామ సచివాలయాలు పరిధిలో ఉన్న ఎంపీఈ ఓ లు వీరందరూ క్షేత్రస్థాయిలో ఈ క్రాప్, డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీ విత్తనాలు, ఎరువుల వాడకం పై అవగాహన మట్టి నమూనాల సేకరణ రైతులు పండించే పంటలకు చీడపీడల నివారణ పంటల సాగులో యజమాని పద్ధతులు వారికి సలహాలు సూచనలు మొదలగునవి క్షేత్రస్థాయిలో పర్యటించి ఇవ్వాల్సి ఉంది. కానీ తూతూ మంత్రంగా ఇలా వచ్చామా అలా వెళ్ళామా అనే ధోరణిలో పనులు చేస్తున్నారు. రికార్డులకే పరిమితమే తప్ప క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు. ఎక్కువ సమయం సచివాలయ పరిధిలోని ఆఫీస్ కార్యక్రమాలపై అధిక సమయం దష్టి సారిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలో రైతుల వద్దకు వెళ్లి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం లేదు. అని పలువురు రైతులు వాపోతున్నారు.

అన్నదాతకు అపార నష్టం...

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలకు పైగా గడుస్తున్నా ప్రస్తుతం ముగింపు దశకు సైతం వస్తుంది. ఖరీఫ్ పంటల గురించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి కానరావడం లేదు అధికారులు సూచనలు ఇవ్వకపోవడంతో రైతులకు నష్టం కలుగుతుంది. గ్రామీణ సచివాలయం పరిధిలో ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు సలహాలు సూచనలు ఇస్తూ పంటలను కాపాడే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సత్ఫలితాలు కానరావడం లేదు.

అధికారులు స్పందించాలి: సిద్దయ్య మందడి, రైతు

రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేస్తుంటారు. అందుకు తగినట్లుగానే రైతులకు సలహాలు సూచనలు ఎంతో కీలకం కానీ అటువైపుగా వ్యవసాయ అధికారులు అడుగులు వేయడం లేదు. రైతులు ఇష్టానుసారంగా మందులు వాడాల్సి వస్తుంది. దీనివల్ల ఆర్థిక భారం పెరగడమే కాకుండా పండించిన పంటలు దిగుబడి కూడా తగ్గే ప్రమాదం ఉంది .ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గ్రామ సభలు నిర్వహిస్తున్నాం : ఎడి

వారంలో రెండు రోజులపాటు పొలం బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నాం . సంబంధిత సచివాలయాల వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామసభలు నిర్వహించకపోతే వెంటనే తగు చర్యలు తీసుకుంటాం. ఖాళీ సమయంలో గ్రామ సభలకు నేను కూడా హాజరవుతున్నా. అదేవిధంగా పొలాల్లో పర్యటించి రైతులకు తగిన సలహాలు సూచనలు ఇస్తున్నాం.

దేవునికే 'పంగనామాలు'

■ ఆలయ మాన్యం అన్యాక్రాంతం ■ భూములపై పెత్తందారుల పెత్తనం ■ ధూపదీపానికి నోచుకోని గుడులు

ప్రజాశక్తి- యాదమరి

దేవుని మాన్యం అన్యాక్రాంతం అవుతుంది. వందలాది ఎకరాలను గ్రామ పెత్తందార్లు తమ ఆధీనంలో ఉంచుకుని పెత్తనం చేస్తున్నారు . ..దశాబ్దాల తరబడి ఆలయ అధికారులు లేకపోవడంతో ఆలయాల ధూప దీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు. రాజుల కాలంలో భక్తిశ్రద్ధలతో ఆలయాలను అభివద్ధి చేసేవారు. తమ భూములను దానంగా ఇచ్చి తమ దాతత్వాన్ని చాటుకున్నారు.. ఇలా వచ్చిన ఆదాయంతో దేవునికి నిత్యకైంకర్యాలు జరిగేవి. ప్రస్తుత పాలకులు 'దేవుని 'మాన్యం పైనే కన్నేసి అధికారులతో కలసి భక్తులకు పంగనామాలు పెడుతున్నారు. యాదమరి మండలం లోని దేవాలయ పరిధిలో భూములను 'ప్రజాశక్తి' గమనించగా పెద్ద మొత్తంలో అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తోంది.

యాదమరి మండలంలో దేవాదాయ శాఖ ఆధీనంలో 30 ఆలయాలు ఉన్నాయి. వీటికి సంబంధించి 83.54 ఎకరాల భూమి ఉంది. దేవాదాయ శాఖ ద్వారా వ్యవసాయానికి దాదాపు 21 ఎకరాలను కేటాయించారు. అలాగే మెట్ట కు సంబంధించి 62 ఎకరాల భూమి ఉంది. మండల వ్యాప్తంగా ఈ భూములను పరిశీలిస్తే అన్యాక్రాంతమయ్యాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది పెత్తందారులు పలుకుబడితో కౌలుదారి చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల విలువ చేసే భూములను స్థానిక రెవెన్యూ అధికారుల అండతో కాజేశారని తెలుస్తోంది. ఆలయ భూముల రికార్డులు తారుమారు చేస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు.

మండలంలోని దసరా పల్లి గ్రామం సర్వే నెంబరు 276 లో పది ఎకరాల 76 సెంట్ల భూమిని చెందిన కౌలుదారులకు లీజుకు ఇచ్చారు అదే గ్రామంలోని రంగనాథ స్వామి ఆలయ పరిధిలో 394.1 లో 7.61 ఎకరాలు 395 .2లో 6.68 ఎకరాలు 326.8 లోనీ స్థలాన్ని కొందరు స్థానికులు ఆక్రమించుకుని అనుభవిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని భక్తులు విమర్శిస్తున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా దేవాదాయ శాఖకు నామమాత్రంగా రుసుము చెల్లిస్తున్నారు. దీనిపై గ్రామస్తులు పలుమార్లు రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారుల దష్టికి తీసుకు పోయినా ఫలితం లేదు. కోదండరామ స్వామి, వరదరాజస్వామి దేవాలయాలకు చెందిన సర్వేనెంబర్ 259, 262 లోని 4.2 ఎకరాలు సర్వేనెంబర్ 373లో 2.59 ఎకరాల భూమిని పెత్తందార్లు, నాయకులు కొన్ని సంవత్సరాలుగా తన ఆధీనంలో ఉంచుకుని వాటికి బినామీ పేర్లతో రికార్డులు తయారు చేసి బ్యాంకులో రుణాలు పొందుతున్నారని విమర్శలు ఉన్నాయి. గొంది వాళ్ల ఊరు రామ భజన మందిరం సర్వేనెంబర్ 407 లో3. 35 ఎకరాల భూమి స్థానిక భూస్వామి ఆక్రమించుకున్నాడు. 155 కమ్మపల్లి లో సర్వే నెంబర్ 86 లో 4.04 ఎకరాల భూమిని స్థానిక నాయకుడు అనుభవిస్తున్నారు. కాశి రాళ్ల గ్రామం చెందిన విగ్నేశ్వరుని దేవుడి మాన్యం240.2 లో4.78 సెంట్లు అన్యాక్రాంతం.

ముత్యాలమ్మ దేవుడి మాన్యం నెంబర్ 30.1 లో 6.70 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. కొండ మండలం లోని చాలా వరకు దేవుని మాన్యాలు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయని భక్తులు వాపోతున్నారు.మండల వ్యాప్తంగా దేవాదాయ భూముల కు సంబంధించిన రికార్డులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆ శాఖకు నిధులు లేక పోతున్నాయి. రికార్డులు ఎక్కడ ఉన్నాయో సమాచారం లేని పరిస్థితి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ పరిధిలోని భూముల వివరాలను సమగ్రంగా విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు. దేవాదాయ శాఖ మంత్రి పదేపదే దేవాలయ భూములను ఆన్లైన్లో ఉంచుతామని చెబుతూ కబ్జాదారులపై కరుణ చూపిస్తూనే ఉండటం గమనార్హం.

ప్రజాసేవకు ముందుంటా..!

జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ బి.ధనంజయరెడ్డి

ప్రజాశక్తి -యాదమరి

'ప్రజా సేవకు నావంతుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటా' అని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బి .ధనంజయ రెడ్డి తెలిపారు.

'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవం పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత చేపడుతున్న వివిధ పథకాలను వివరించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న నవరత్నాల పేరుతో చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి కషి చేస్తున్నాం.

2005 లో రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ప్రజల మనిషిగానే ఉంటూ వారికి సేవలందించి వారి కళ్ళల్లో కనపడే ఆనందాన్ని చూడడమే నా కిష్టం. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా, జడ్పిటిసి గా అనేక సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రజా సేవలు నా వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మండలంలోని పెరుమాళ్ళ పెంట, కాశి రాళ్ల , పెడగాండ్లపల్లి, ముద్దు రామాపురం, కట్టకింద ఊరు, కొట్టాల, వెంకటాపురం, సి ఆర్ కండ్రిగ, మోర్దానపల్లి ...చెప్పుకుంటూ పోతే మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ఎన్నో అనేక గ్రామాలకు దేవాలయాలు నిర్మించేందుకు లక్షల రూపాయలు విరాళంగా పెద్ద మొత్తంలో ఇచ్చాం. అలాగే మా పెద్దల జ్ఞాపకార్థం పచ్చాపూర్ గ్రామంలో బస్ షెల్టర్ నిర్మించాం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పండగలు జాతరలు ఏ అభివద్ధి చేయాలన్న నా వంతు ఆర్థికంగా ముందుండి లేదనకుండా సహాయం అందిస్తుంటాను. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు ఆటలపై ఉన్న మక్కువతో ఆట వస్తువులు అడిగితే కాదనకుండా అనేక గ్రామంలోని యువకులకు కిట్లను పంపిణీ చేశాం. అలాగే మారుమూల పాఠశాలలోని పేద విద్యార్థులకు పుస్తకాలు నోట్ పుస్తకాలు పంపిణీ చేశాం. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సి దళితవాడలో డప్పు కళాకారులకు నా సొంత నిధులతో వారికి కావలసింది సమకూర్చాం. పేదరికంలో కష్టమన్న కుటుంబాలకు నేనున్నానంటూ ఆర్థికంగా నా వంతు సాయం చేస్తూ ప్రభుత్వ పరంగా స్వయం ఉపాధి రుణాలను అందిస్తూ వారు ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తున్నాం. మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా మండల పరిధిలోని మోర్ దాన పల్లి వద్ద త్వరలో ఉపాధి అవకాశాల కోసం ఫ్యాక్టరీని నెలకొల్పి ఉద్యోగాలు కల్పించే విధంగా ముందుకు సాగుతున్నాను.

సమస్యల పరిష్కారానికే సచివాలయాలు

మండల అభివృద్ధి అధికారి శివరాజ్

ప్రజాశక్తి -యాదమరి

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి శివరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. మండలంలో 18 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. అందులో 164మంది ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారుల దష్టికి తీసుకు వచ్చేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



ప్రజాశక్తి : మండలంలో ఎన్ని సచివాలయాలు, ఆర్బికె కేంద్రాలు , వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లు నిర్మాణాలు చేపడుతున్నారు ఎంత నిధులు మంజూరు అయినాయి?

శివరాజ్: మండల పరిధిలో 18 గ్రామ సచివాలయాలకు సంబంధించి రూ.615 లక్షల రూపాయలు పనులు జరుగుతున్నాయి. చాలా వరకు భవనాలు పూర్తి అయినాయి . అలాగే ఆర్ బి కె కేంద్రాలు 17. వాటికి రూపాయలు 370.6 లక్షలు మంజూరయ్యాయి. వైయస్సార్ హెల్త్ క్లినిక్ కు 14 కి రూపాయలు 210 లక్షలు మంజూరు అయినాయి. ప్రభుత్వ భవనాల పనులు త్వరితగతిన జరుగుతున్నాయి.

ప్రజాశక్తి : జగనన్న హౌసింగ్ కాలనీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు?

శివరాజ్ : ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో జగనన్న హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసింది .మండలంలో 16 హౌసింగ్ కాలనీ ఇల్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 810 మందికి ఇండ్ల పట్టాలు మంజూరు చేశాం. ఈ కాలనీల్లో విద్యుత్, తాగునీరు, ఏర్పాటు చేశాం. అలాగే పొజిషన్ సర్టిఫికేట్ కింద 1 633 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. జగనన్న ఇండ్లను హౌసింగ్ ,రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన ప్రారంభిస్తున్నాం.

ప్రజాశక్తి: ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామ సచివాలయాల కృషి ఎలా ఉంది?

శివరాజ్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాలు ద్వారా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది .ముఖ్యంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరును అమలు చేస్తున్నాం క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారుల దష్టికి తీసుకు వచ్చేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ప్రజాశక్తి : గ్రామ సభలకు ఎప్పుడు నిర్వహిస్తారు?

శివరాజ్ : గ్రామ పంచాయతీలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏడాదికి నాలుగు గ్రామసభలు నిర్వహిస్తారు. జనవరి ఏప్రిల్ ఆగస్టు అక్టోబర్ లో జరిగే ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని తీర్మానాలను గ్రామసభల ద్వారా ఆమోదించిన తరువాత అమలు చేస్తాం. ప్రధానంగా అధికారులు పాలకులు ప్రజలతో మమేకమై పాలన అభివద్ధి సాగించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రజాశక్తి : మండలంలో పారిశుధ్యం పై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

శివరాజ్ : మండలంలో 24 పంచాయతీల్లో డంపింగ్ యార్డ్‌ను నిర్మించడం జరిగింది. వీటిలో ఐదు మినహా మిగిలిన అన్ని పంచాయతీల్లో జగనన్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తతంగా చేపట్టడం జరుగుతుంది. అలాగే పంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల తో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసేలా చూస్తున్నాము. వర్మీకంపోస్టు గా మార్చేందుకు ఆ పంచాయతీ పరిధిలోని ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. మండల పరిధిలోని హరిత రాయబారులు చేత పంచాయితీలు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుంది.

ప్రభుత్వ పథకాలను జనాలకు అందించడంలో సచివాలయ సిబ్బంది , అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో మండలాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాను.

యాదమరికి తలమానికం 'ఐఒసి'

ఇండియాలో మొదటి స్మార్ట్ టెర్మినల్

ప్రజాశక్తి- యాదమరి

యాదమరికి తలమానికం ఐఒసి (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్). అత్యాధునిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యాధునిక టెక్నాలజీతో మొట్టమొదటిసారిగా యాదమరి మండలం నందు చిత్తూరు స్మార్ట్ టెర్మినల్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో 44ఎకరాల విస్తీర్ణంలో 2010లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పనులు ప్రారంభించారు .చెన్నై బెంగళూరు పెట్రోల్ ,డీజిల్ పైప్లైన్ 340 కిలోమీటర్ల మేర పైపులైన్ వేశారు. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో తో యాదమరి నందు స్టాక్ పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ పూర్తిస్థాయిలో 2013 నుండి పెట్రోల్ డీజిల్ ఐదు జిల్లాలకు సరఫరా చేస్తున్నది .ఇందులో పెట్రోల్ డీజిల్ నిల్వ ఉంచేందుకు 14 ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తు ఏదైనా పొరపాటు జరిగితే వాటర్ ట్యాంకు లు రెండు ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ నందు 65 మంది ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ టెర్మినల్ మార్కెటింగ్ డివిజన్ ,పైప్లైన్ డివిజన్ ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు. యాదమరి నందు నెల్లూరు, ,చిత్తూరు, అనంతపుర, తమిళనాడు రాష్ట్రం వేలూరు కు ప్రతి రోజూ 80 నుండి 100 లారీల వరకు డీజిల్ పెట్రోలు సరఫరా చేస్తున్నారు . ఈ టెర్మినల్ ఏర్పడడంతో చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగాయి. 200మంది వరకు లారీ డ్రైవర్లు, క్లీనర్లు విధులు నిర్వహిస్తున్నారు,.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఏర్పడడంతో ఆయిల్ కార్పొరేషన్ వారు దాని చుట్టూ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని గ్రామాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మినరల్ వాటర్ ప్లాంట్, సోలార్ వీధి లైట్లు నీళ్ల ట్యాంకులు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు, టీవీలు ఫర్నిచర్ మొదలగు సౌకర్యాలు ఐఒసీఎల్ కార్పొరేషన్ వారు కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కేటాయించిన నిధులతో యాదమరి మండల పరిధిలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.



PES PUBLIC SCHOOL
CBSE AFFILIATED RESIDENTIAL DAY SCHOLAR SCHOOL
5 kms from chittoor Town, Next to Amara Raja Infra, NH4, Chittoor, (A.P.)
www.pespublicschool.com
7013959687 / 6303926676 / 6303931766
PES
PUBLIC SCHOOL
100% RESULTS CONSECUTIVELY FOR 6 YEARS
PES Family congratulates students & parents for their hardwork in achieving 100% Result in Board Exam
Dr. M R Doreswamy
Advisor on Education Reforms
Govt. Of Karnataka (Cabinet Rank)
Chancellor, PES University
TOPPERS
CBSE CLASS X
T. ARAVIND 96%
N.P. EESHA 95%
J. VINAY 93%
B.K. CHARANTEJ REDDY 90%
P. NIKHILA 89%
G. GOWTHAM 89%
V. KISHORE 88%
CBSE CLASS XII Integrated Program
C.S. DEEPAK 85% M.P.C
K.VENKATESH 83% M.P.C
Y. HARSHAVARDHAN REDDY 80% M.P.C
V. LOHIT REDDY 77% BI.P.C
P. JEEVITHA 84% MEC
RANKING STATISTICS
CATEGORY | CLASS X | CLASS XII
Distinction | 24 | 7
First Class | 23 | 19
Second Class | 14 | 4
CONGRATULATIONS
TO ALL THE 2023 BATCH STUDENTS
Well Qualified & Experienced Faculty
Result Oriented Exam System
Conducive Learning Atmosphere
Digitally Enabled Classrooms
Staff Quarters on Campus
24/7 Security with CCTV
Well Stacked Library
Amphi Theatre
Transport Facility
Exotic Sports Facility
Spacious Laboratories
Boys & Girls Hostel

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమ జీవుల పత్రిక, కార్మిక,
కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ....
ప్రజల పక్షాన నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీమతి సి.ఆర్. భారతి, అధ్యక్షులు,
జడ్.పి. స్టాండింగ్ కమిటీ ఉమెన్ & చైల్డ్ వెల్ఫేర్,
చిత్తూరు జిల్లా.
పి. రమ్య
జడ్పీ వైస్ చైర్మన్
బి. ధనుంజయ రెడ్డి
జడ్పీ వైస్ చైర్మన్
జి. శ్రీనివాసులు (వాసు)
జడ్పీ చైర్మన్, చిత్తూరు జిల్లా

అర్హులైన ప్రతిఒక్కరికీ నవరత్నాలు..!

యాదమరి ఎంపీపీ సురేష్ బాబు

ప్రజాశక్తి - యాదమరి

అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు యాదమరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యాదమరి మండల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను వివరిస్తూ..... చిత్తూరు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బి ధనుంజయ రెడ్డి, మోహన్ రెడ్డి, మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో యాదమరి మండలానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి మండల ప్రజలకు సేవ అందించే భాగ్యం కలిగిందన్నారు. మండల పరిధిలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు మేరకు అర్హత ఉన్న వారికి అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజా సమస్యలను స్థానిక సచివాలయాల ద్వారా పరిష్కారం చేస్తున్నాము. మండలంలో నిరుపేదలకు జగనన్న హౌసింగ్ కాలనీలను ఏర్పాటు చేయడం జరిగింది. 16 గ్రామ పంచాయతీల నందు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసి 810 కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగింది. పొజిషన్ సర్టిఫికెట్స్ 1 633 మందికి, ఇప్పించి వారికి ఇల్లు మంజూరు చేయడం జరిగింది. జగనన్న కాలనీలో తాగునీరు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు జలజీవన్ మిషన్ కింద మండల పరిధిలోని 41 పనులను గుర్తించి ఒక కోటి 42 లక్షల రూపాయల అంచనాలతోమంజూరు చేయడం జరిగింది. మండల పరిధిలోని గ్రామ సచివాలలేని పంచాయతీలకు 18 నూతన భవనాలకు 6 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్నాము. వివిధ దశలో ఉన్నాయి త్వరలో పూర్తి చేస్తాం. రైతులకు ఉపయోగకరంగా మండల పరిధిలోని 18 నూతన రైతు భరోసా కేంద్రాలకు 3.79 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపడుతున్నాము. అలాగే మండల పరిధిలోని పాడి రైతులకు ఉపయోగకరంగా బల్క్ మిల్క్ సెంటర్లను 18 ఏర్పాటుకు 3.07 కోట్ల రూపాయల అంచనాలతో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇవే కాకుండా మండల పరిధిలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని, అక్షరాస్యతను పెంపొం దించాలని ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు 26 గ్రామపంచాయతీలో భవనాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వీటికి ప్రభుత్వం ద్వారా 4.17 కోట్ల రూపాయలు అంచనాలతో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మండల పరిధిలో వెల్నెస్ సెంటర్ నిర్మించేందుకు 17 గ్రామాల నందు గుర్తించడం జరిగింది.3.02 కోట్ల రూపాయలతో అంచనాలు తయారు చేసాం.త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో అభివద్ధికి ప్రభుత్వం మొదటి విడత నాడు నేడు కింద 20 పాఠశాలలను గుర్తించి 3.18 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తిస్థాయిలో అభివద్ధి చేపట్టడం జరిగింది. ప్రస్తుతం విద్యార్థులకు అందుబాటులో వచ్చిందని ఆయన వివరించారు.

కౌన్సిలర్ నుంచి టీచర్‌గా..!

హిమబిందు జీవన ప్రయాణం

ప్రజాశక్తి - యాదమరి : వార్డు కౌన్సిలర్‌గా అభివృద్ధిలో అందెవేసిన చేయిగా పేరు తెచ్చుకున్నారు.. టీచర్‌గానూ అధునాతనంగా డిజిటల్ కంప్యూటర్ పాఠాలు నేర్పిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా శభాష్ అనిపించుకుంటున్నారు. ఆమె యాదమరి మండలం దళవాయిపల్లి వరిగపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిమ బిందు. 2002 వరకూ ఆమె సాధారణ గృహిణి. చిత్తూరు వార్డుకు కౌన్సిలర్‌గానూ ఉన్నారు. డిఎస్‌సి ద్వారా టీచర్‌గా ఎన్నికయ్యారు. కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి టీచర్ వృత్తిలోకి ప్రవేశించారు. తొలుత వి.కోట, గంగాధరనెల్లూరు, బైరెడ్డిపల్లి మండలాల్లో పనిచేసి యాదమరిలోని దళవాయిపల్లికి 2013లో వచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు కనకాచారి, సీనియర్ టీచర్లు యోగీశ్వరన్, చాముండేశ్వరిలతో కలిసి పని చేస్తూ దళవాయిపల్లిని మండలంలోనే నంబర్ 1 పాఠశాలగా తీసుకురావడంలో మంచి కృషి చేశారు. ఏ సాంస్కృతిక కార్యక్రమం జరిగినా కొరియోగ్రఫీ హిమబిందు మేడం అని చెప్పవచ్చు. ఆమె మంచి వక్త, సుమధురమైన స్వరం గల మహిళ. మృధు స్వభావి. డిగ్రీ బిఎడ్ స్థాయిలో సైన్స్, పీజీ స్థాయిలో ఇంగ్లీష్ చదివి సైన్స్, ఇంగ్లీష్‌లో మంచి నైపుణ్యం సంపాదించారు. విద్యార్థులు సైన్స్‌మేళాలో పాల్గొంటే దళవాయి స్కూలు మొదటిస్థానంలో నిలవాల్సిందే. 2021 లో ఉభయ ఆంధ్ర రాష్ట్రంలో ఓరుగల్లు యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో పాటల పల్లవి 400 మంది పాల్గొన్న కార్యక్రమంలో 4వస్థానం లో విజేతగా నిలిచి యాదమరి ఉపాధ్యాయ గానకోకిలగా పేరు తీసుకొచ్చారు. ఉపాధ్యాయ వృత్తిలోనే కాకుండా, సామాజిక సేవలోనూ ఆమె ముందుంటారన్నది ఆమె చేసే సేవా కార్యక్రమాలే చెబుతాయి.

పోలీసులు మీ.. శ్రేయోభిలాషులు..!

ప్రజాశక్తి, యాదమరి

పోలీసులు మీ శ్రేయోభిలాషులు.. మీ సమస్యలను పోలీసులతో పంచుకోండి.. కొన్ని సందర్భాలలో విద్యార్థులు, మహిళలు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి యాదమరి పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఎస్ఐ వి సుమన్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ కష్టపడి బ్రతికే ప్రతిఒక్కరు ఆత్మగౌరవంతో బతుకుతారు. వారి జీవన ప్రమాణాలకు ఎలాంటి ఆటంకం వచ్చిన ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే ప్రజలకు సర్వీస్ చేసేందుకు పోలీసు వ్యవస్థ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది.

ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఏమిటి...?

చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉన్నప్పుడే వారికి జరిగిన అన్యాయాన్ని పోలీసులకు నిర్భయంగా తెలియజేసేందుకు వీలుంటుందని తెలిపారు. నిజమైన బాధితుకి న్యాయం జరిగేందుకు ఫ్రెండ్లీ పోలీస్ ఎంతో ఉపయోగపడుతుంది.

మండలంలో క్రైమ్ రేట్స్ నేరాల శాతం ఎలా ఉంది?

మండలంలో క్రైమ్ రేట్ నేరాల శాతాన్ని చాలా వరకు అదుపులోకి తీసుకొచ్చాం. యాదమరి అంతర్రాష్ట్ర రహదారి కావడంతో చెక్ పోస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద నిగ పెంచాం. కొన్ని ప్రాంతాల్లో చోరీలు ఇతర నేరాలు జరుగుతూనే ఉన్నాయి.

యాదమరి ఎస్సై వి సుమన్

అందులో ప్రధానంగా ద్విచక్ర వాహనాలు చోరీలకు లెక్కలేకుండా ఉన్నాయి మా సిబ్బందితో ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నేరాల అదుపు చేయడానికి అన్ని రకాల చర్యలు తీ న ం క ్ ం ం ట ం న్నాం అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్కు 100 కు ఫోన్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ చలాన్ యాప్ వల్ల ఉపయోగం ఏమిటి?

ఈ చలాన్ యాప్ అమలు ద్వారా రోడ్డు నిబంధనలు సక్రమంగా అమలు జరుగుతాయి. వాహనానికి పలుమార్లు అపరాధ రుసుం చెల్లించి నటులు యాప్లో నమోదవుతుంది . దీంతోవాహనం రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది. వాహన చోదకులు డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దవుతుంది దీంతో రోడ్డు నిబంధనలు సక్రమంగా చ ో ద ్ క ్ ం ల ం అనుసరిస్తారు.

అసాంఘిక కార్య కలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు?

మండల పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సాధిస్తున్నాం. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే ఎలాంటి వ్యక్తులను వదిలిపెట్టేది లేదు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలను లైంగికంగా వేధించడం.. పిల్లలపై అసభ్య కరంగా ప్రవర్తిం చడం.. రౌడీయిజం వంటి గ్రామాల్లో జరిగితే వెంటనే పోలీ సులకు ఫిర్యాదు చేయాలి. స్పందన, జగనన్నకు చెబు దాం కార్యక్రమాల ద్వారా గ్రామ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీస్ సిబ్బందిచే గస్తీ చేపడుతున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు మీరిచ్చే సూచనలేవి..?

రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాలంటే ప్రతి ఒక్క వాహనదారులు వాహన చట్టం నిబంధనలు విధిగా పాటించాలి. ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. కేవలం మద్యం సేవించి నడపడం వల్లనే 70 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహన దారులు ప్రతిఒక్కరూ హెల్మెట్ విధిగా ధరించాలి.

విద్యార్థులకు మీరిచ్చే సందేశం ఏమి.?

పాఠశాల, కళాశాల విద్యార్థులు చదువుపై దష్టి సారించాలి. చదివు ద్వారానే క్రమశిక్షణ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు.కళాశాల విద్యార్థులపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. కళాశాలలో ర్యాగింగ్, ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే వెంటనే 100 నెంబరుకు ఫోన్ చేయొచ్చని లేదా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సమావేశాలకు మంగళం..!

దళితుల సమస్యలపై సమావేశాలు పెట్టరా...?
ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్

ప్రజాశక్తి- చిత్తూరు:

దళితులు, మేధావులు ఎన్నోఏళ్ల పోరాట ఫలితంగా దళితుల సమస్యల పరిష్కారం కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు అయ్యింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వం కమిషన్ ఆదేశాలను చట్టంగా మార్చాయి. దళితుల సమస్యల పరిష్కారంలో జిల్లా, మండల స్థాయి అధికారులు మూడునెలలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారించేందుకు చొరవ చూపాలని ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి తప్ప, పూతలపట్టు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో మాత్రం ఈ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలను మండల స్థాయి అధికారులు గాలికి వదిలేశారు. పూతలపట్టు నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గం నియోజకవర్గం కావడంతో అధికసంఖ్యలో దళితుల భూసమస్యలు, దాడులు వారి అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు అన్నిరకాల అంశాల పైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ప్రతి మూడునెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉంటుంది.

మండల కమిటీలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఛైర్మన్గా, మండల తహశీల్దార్ కన్వీనర్గా వ్యవహరిస్తారు. మండల పరిధిలోని ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎస్సీ, ఎస్టీ, సర్పంచులు, వివిధ దళిత కులసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి మూడునెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈసమావేశంలో ఎస్సీ దాడులు, భూసమస్యలు, అన్ని రకాల అంశాలు ఛైర్మన్ ఆధ్వర్యంలో అధికారులు దష్టికి తెచ్చిన అంశాలను మూడునెలల వ్యవధిలో పరిష్కరించాల్సి ఉంటుంది. ఆతరువాత సమావేశంలో గతంలో అందిన సమస్యలు పునరావతం కాకుండా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అయితే యాదమరి, బంగారుపాళ్యం, ఐరాల, పూతలపట్టు మండలాల్లో దళితుల సమస్యలు కుప్పలు తిప్పలుగా ఉన్న ప్రతిరోజూ మండల కేంద్ర కార్యాలయాలకు కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకునే పాపాన పోలేదు. కనీసం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలైన నిర్వహిస్తే అందులో చర్చించి సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంది. మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో పరిష్కారానికి నోచుకోని అంశాలను కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా కమిటీలో చర్చించేందుకు వెసులుబాటు ఉంటుందని మండల దళిత సంఘం నాయకులు వాపోతున్నారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు జరగాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి మండలంలో దళితుల సమస్యలపై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తహశీల్దార్ చొరవ తీసుకొని నిర్వహించాలి. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు దళిత సర్పంచుల ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై సమావేశాలు నిర్వమించారు.

- కాంజి వరపు సురేంద్ర, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నాలుగేళ్లుగా విజిలెన్స్ కమిటీ జరగడం లేదు

యాదమరి మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. దీని సంబంధించి తహశీల్దార్ పలుమార్లు వినతిపత్రం అందించినా పట్టించుకున్న పాపాలు పోలేదు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మండలంలో దళిత సమస్యలపై సమావేశాలు నిర్వహించి దళితుల సమస్యలు పరిష్కరించాలి.

- చిట్టిబాబు, దళిత నాయకుడు, సామాజిక కార్యకర్త

మండలాల్లో మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలి

దళితులపై జరుగుతున్న అనేక రకాల దాడులను అరికట్టాలని కులవివక్ష వ్యతిరేక పోరాటాలను చేసిన తర్వాత గత ప్రభుత్వాలు జస్టిస్ పున్నయ్య కమీషన్ను ఏర్పాటు చేసింది. ఈకమిషన్ సిపార్సులను అమలు కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో రెగ్యులర్గా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి రెగ్యులర్ నడపాలి. కానీ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరగడం లేదు. చిత్తూరు జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి. జిల్లా విభజన తర్వాత మొదటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. మరి డివిజన్, మండల స్థాయిలో జరగడం లేదు. ఇప్పటికైనా మండల స్థాయిలో తహశీల్దార్లు చొరవ తీసుకుని జరపాలి.

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

‘ఉపాధి’ పచ్చతోరణం..
రైతుల్లో ఆనందం

■ జిల్లాలో 7,257 ఎకరాల్లో మామిడి చెట్ల పెంపకం ■ రాష్ట్రంలో రెండవ స్థానంలో చిత్తూరు జిల్లా.. ■ ఉపాధి హామీ పథకం సంచాలకులు గంగాభవాని

ప్రజాశక్తి- చిత్తూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు, వ్యవసాయ రైతులకు అండగా నిలుస్తుందని చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథకం సంచాలకులు గంగాభవాని తెలిపారు. జిల్లాలో భూమి ఉన్న చిన్న, సన్నకార నిరుపేద రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఉపాధి హామీ పథకం ద్వారా పేదరైతులు, ఎస్సీ, ఎస్టీ భూముల్లో వీలైనంత ఎక్కువ మందికి లబ్ధి చేకూరే విధంగా మామిడి చెట్ల పెంపకంపై ప్రత్యేక దష్టి చేపట్టారు. జిల్లాలో గ్రామీణ పేద కుటుంబాలకు విరివిగా ఉపాధి పనులు కల్పిస్తూ ఆదుకుంటున్నారు.

గతేడాదితో పోల్చితే ప్రస్తుతం రోజు వారీగా పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య భారీగా పెరగడమే ఇందుకు కారణం. వర్షాబావ పరిస్థితుల కారణంగా దశాబ్ద కాలంగా కరువు రెక్కసి కోరలు చిక్కిన కూలీలు చిన్న, సన్నకార రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు విరివిగా పనులు చేసి జీవనోపాధి పొందారు. మెట్ట రైతుల పొలాలలో మామిడి చెట్ల పెంపకంతో పచ్చదనం అలుముకుంది. మామిడి చెట్ల పెంపకంలో రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా రెండవ స్థానంలో నిలిచింది. జిల్లాలో ఉపాధి హామీ పథకం బహుళ ప్రయోజనకారిగా ఇటు వ్యవసాయ రైతులకు గ్రామీణ పేద కూలీలకు సన్న, చిన్న కారు రైతులకు మామిడి తోటల పెంపకం బతుకు బాట అయ్యింది.

చిన్న, సన్నకారు రైతులకు ఎకరా నుంచి ఐదు ఎకరాల లోపు వరకు మామిడి చెట్ల పెంపకానికి మూడేళ్లపాటు ఎకరాకు సుమారు లక్ష రూపాయలను రైతులకు రాయితీని అందజేస్తుంది. దీంతో రైతులకు ఆర్థికంగా నిలదుక్కుని మామిడి చెట్లు పెంచుకునేందుకు రైతులకు ఉపాధి పథకం ఎంతో దోహదపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో 31 మండలాల్లో 2,51,981 జాబ్ కార్డులు ఉన్నాయి. అందులో 1,96,629 కుటుంబాలు అవసరాన్ని బట్టి ఉపాధి పనికి హాజరవుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలు 3,33,414 లక్షల మంది ఉన్నారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి చిత్తూరు జిల్లాలో వ్యవసాయపొలం కలిగిన రైతు కుటుంబాలు 4,671 మంది రైతులు మామిడి చెట్లు పెంచుకునేందుకు ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. చిత్తూరు జిల్లా పరిధిలో 31 మండలాలు ఉన్నాయి. అందులో 723 గ్రామపంచాయతీలో 4,671 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులను గుర్తించి జిల్లావ్యాప్తంగా 7,257ఎకరాల్లో మామిడి చెట్లు పెంచుకునేందుకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే రైతులు 6,263 ఎకరాలలో మామిడి చెట్లు నాటడం పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వాటిని గాని త్వరలో నాటే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా రైతులకు అవగాహన కల్పించి పనులు పూర్తి చర్యలు తీసుకుంటున్నాం. చెట్లు పెంచుకునేందుకు మూడు సంవత్సరాల పాటు బిల్లులు ఉపాధి నిధుల ద్వారా బిల్లులు అందజేస్తాం. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యం.

వ్యవసాయ రైతులకు ఉపాధి అవకాశాలు

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతు కుటుంబాలకు ఉపాధి పథకం ద్వారా మరిన్ని పండ్ల తోటలు పెంచుకునేందుకు వెసులుబాటు ఉంది. మామిడి చెట్లతో పాటు, మునగ, డ్రాగన్, ఫ్రూట్స్, దానిమ్మ, జామ, ఉసిరి, కొబ్బరి, రోజా పూలతోటలు పెంపకం, సీతాఫలం మొదలైన పండ్లతోటలు, పూలతోటలు పెంచేందుకు రైతులకు మెరుగైన అవకాశం ఉంది. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధం పనులు కల్పిస్తూ తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం కింద రైతుల పొలాల్లో మామిడి చెట్ల చుట్టూ కందకాలు, పొలాల చుట్టూ సరిహద్దు కందకాలు, నీటి నిల్వ కుంటలు, బంద్ ప్లాంటేషన్ మొదలైన పనులు రైతులు చేసుకోవచ్చు.

మామిడి తోటల పెంపకంలో జిల్లా రెండో స్థానం

జాతీయ ఉపాధి హామీ పథకంలో మామిడి తోటల పెంపకంలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో చిత్తూరు జిల్లా రెండవ స్థానంలో ఉంది. మామిడి చెట్లు నాటుకున్న ప్రతిరైతు మూడు సంవత్సరాల పాటు సంరక్షించుకుంటేనే ఉపాధి పథకంలో బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లింపులు జరుగుతాయి. ప్రతి రైతు ఆర్థికంగా అభివద్ధి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యం.

- గంగాభవాని, ఉపాధి హామీ పథకం సంచాలకులు

SHRESTA HOSPITALS

#23-342/1, Beside Water Service Station, Puttur Road, Kongareddypalli,
CHITTOOR

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....

ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సర్జికల్ స్పెషాలిటీ సర్వీసెస్

- జనరల్ సర్జరీ
- ల్యాప్రోస్కోపిక్ సర్జరీ
- థైరాయిడ్ సర్జరీ
- రొమ్ము సర్జరీ
- పిత్తాశయం సర్జరీ
- క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు
- ప్రసూతి & గైనకాలజీ

సంతాన ప్రాప్తి సేవలు

- సాధారణ ఆరోగ్య పరీక్షలు
- ముందస్తు సంరక్షణ
- గర్భ సంరక్షణ
- సాధారణ కాన్పులు
- సిజేరియన్ విభాగం

Dr. Lokesh Bashyam, MBBS, MS (Manipal Hospital) FAMAS, DIPMAS (College of AMASI),APMC-52097, General & Laparoscopic Surgeon Mob: 7204070799, Ph: 08572-358516

Dr. G. Shalini, MBBS, DNB (OBG) Obstetrician, Gynacologist, Infelity Specialist& Laparoscopic Surgeon, Mob: 7204070799, Ph: 08572-358516

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సమాజంలోని అసమానతలను తగ్గించడం కొరకు పేద మరియు మధ్యతరగతి ప్రజలను సంఘటిత పరచి చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ వారిని స్వయం సమృద్ధిని సాధించడం కొరకు పరస్పర అవగాహన మరియు సహకారం ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుడమే లక్ష్యంగా గత 26 సం॥లుగా అంఖితభావంతో సేవలందిస్తున్న మా అమా (యాక్ట్స్ మహిళా పరస్పర సహాయక సహకార సంఘం లి. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో గర్వకారణంగా వుంది. ACTS, AMMACTS మరియు Fincare Bank లు స్థాపించి ఎంతో మంది మహిళల ఆర్థికస్వావలంబన దిశగా ముందుకెళ్ళడం మరియు ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నారని తెలియజేస్తూ, అదే స్ఫూర్తితో మరెన్నో సేవాకార్యక్రమాలు చేయడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తూ ప్రజాశక్తికి శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ధన్యవాదాలతో

జి. దశరధరెడ్డి గారు
CEO - AMMACTS

27న అంగన్‌వాడీల సదస్సు

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: అంగన్వాడీల సమస్యల సమస్యలపై ఈనెల 27న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని మండల అధ్యక్షురాలు రాధమ్మ తెలిపారు. గురువారం కార్వేటినగరం ప్రాజెక్టు కొత్తపల్లి సెక్టర్‌లో అంగన్వాడీలు, ఆయమ్మలతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాధమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని కోరారు. కోమల, వేదమని, అరుణ, పద్మావతి, సౌదామని, ఝాన్సీ, ఆదిలక్ష్మి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఏటా రెండు సార్లు అవకాశం: సిఎం
జిల్లాలోని 4455 మందికి
రూ.4.85 కోట్లు లబ్ధి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్న కతనిశ్చయంతో, అర్హులైన వారు ఎవరూ ఏ కారణం కూడా లబ్ధి అందకుండా ఉండిపోరాదన్న ధడసంకల్పంతో ఏటా రెండు పర్యాయాలు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ద్వైవార్షిక లబ్ధి అందించడంలో భాగంగా డిసెంబర్ 2022 నుంచి జూలై 2023 అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఏ కారణం చేతనైనా లబ్ధి అందని 2,62,169 మంది లబ్ధిదారులకు రూ.216.34 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటరు బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, నగర మేయర్ అముద, స్త్రీ శిశు సంక్షేమశాఖ జోనల్ ఛైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళాస్థాయి సంఘ ఛైర్మన్ భారతి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో డిసెంబర్, 2022 నుండి జూలై, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారిలో అర్హులైన వారిలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 114 మంది లబ్ధిదారులకు రూ.27.10లక్షలు, రైతు భరోసా పథకం కింద 301 మంది రైతులకు రూ.12.29 లక్షలు, జగనన్న వసతి దీవెన కింద 1,025 మంది విద్యార్థుల తల్లులైన 987మంది ఖాతాలకు రూ.89.11 లక్షలు, జగనన్న విద్యాదీవెన కింద 1,422 మంది విద్యార్థుల తల్లులు 1136 మంది ఖాతాలకు రూ.1.71 కోట్లు, అమ్మఒడి కింద 331 మందికి రూ.43.03 లక్షలు, చేదోడు పథకం కింద 945 మందికి రూ.94.50లక్షలు, ఈబిసి నేస్తం కింద 315 మందికి రూ.47.25 లక్షలు, నేతన్న నేస్తం కింద ఇద్దరికి రూ.48 వేలు మొత్తంగా 4455 మంది లబ్ధిదారులకు రూ.4.85 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఏ పీడీ తులసి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సగలి షన్మోహన్

ప్రతి అక్షరం ప్రజల కోసం..

43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన కలెక్టర్, కమిషనర్

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జెడ్‌పి ఛైర్మెన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతిఅక్షరం ప్రజలపక్షం అంటూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ సగలి షన్మోహన్ అన్నారు. ప్రజాశక్తి 43వ ప్రత్యేక సంచికను గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. నేటి పరిస్థితుల్లో నిష్పక్షపాతంగా పేద, మధ్యతరగతి, అణగారిన వర్గాల వాయిస్‌గా ప్రజాశక్తి అనేక అంశాలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. జెడ్పి ఛైర్మెన్ శ్రీనివాసులు ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన అనంతరం ప్రజాశక్తి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉన్నది ఉన్నట్లుగా ప్రజలు అర్థం చేసుకొనేలా ప్రజాశక్తి దినపత్రికలో వార్తలు ఉంటాయన్నారు. నగర కమిషనర్ డాక్టర్ అరుణ ప్రత్యేక సంచికను ఆవిష్కరించి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి తిరుపతి ఎడిషన్ మేనేజర్ సిఎస్ ప్రసాద్, జిల్లా ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, డివిజన్ ఇన్‌చార్జి ఎ.దాము, విలేకరులు బాలసుబ్రమణ్యం, రాజేష్, సురేంద్రరెడ్డి, శంకరన్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలు ప్రతిభింబించేలా ప్రజాసమస్యలు వెలుగులోకి తెస్తున్న ప్రజాశక్తి 43 వార్షికోత్సం జరుపుకోవడం అభినందనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజాశక్తి సిబ్బందిని అభినందించారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న నగర కమిషనర్ అరుణ

నేడు పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వరలక్ష్మీవ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్, యాజమాన్య పాఠశాలకు శుక్రవారం శెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.

నాడు- నేడు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నాడు- నేడు పనులు వేగవంతంగా నిర్వహించి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. గురువారం రామకుప్పం మండలంకు చెందిన హెడ్మాస్టర్లు డిజిటల్ అసిస్టెంట్లుతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో 1.7 కోట్లు నిధులు ఉన్నాయని వెంటనే ఈ నిధులు ఖర్చు చేయాలని, ఈనిధులు వారం లోపల లక్షకు పైగా ఉన్న 37 పాఠశాలలలో పది కాంపోనెంట్లకు సంబంధించి లక్ష రూపాయలు ఖర్చు చేయాలన్నారు. లక్ష కన్నా తక్కువ ఉన్న పాఠశాలలు జీరో బ్యాలెన్స్ చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయంతో నాడు- నేడు పనులు నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమానికి అందరూ సహకరించి సకాలంలో పనులు పూర్తిచేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉన్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ హెడ్మాస్టర్లు, డిజిటల్ అసిస్టెంట్ల నుంచి విన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, సర్వశిక్ష అభియాన్ ఏపీసి వెంకట రమణారెడ్డి, ఎస్ఇ గ్రామీణ నీటిసరఫరా శంకర్ బాబు, ఈఈ పంచాయతీ రాజ్ చంద్రశేఖర్ రెడ్డి, డిఈవో విజయేందర్రావు పాల్గొన్నారు.

'చిన్న పిల్లలను సన్మార్గంలో పెట్టాలి'

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిన్నపిల్లలు నేరాలకు పాలు పడకుండా మనం ఏమి చేయగలమని, వారిని సన్మార్గంలో పెట్టవలసిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర హైకోర్టు జువెనైల్ జస్టిస్ కమిటీ సభ్యులు జస్టిస్ కపాసాగర్, జస్టిస్ సుజాత, జస్టిస్ జ్యోతిర్మయి పేర్కొన్నారు. గురువారం అమరావతి హైకోర్టు నుంచి జిల్లాల న్యాయసేవ అధికార సంస్థల కార్యదర్శులు, ఎస్పీలు, విద్య, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ, జిల్లా జువెనైల్ అధికారులు, పోలీస్ శాఖల అధికారులతో పిల్లలు నేరాలు చేయకుండా ఎలా ఆపగలమనే అంశానికి సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్, చిత్తూరు ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, జె.వెంకటారావ్, డాక్టర్ విబి. రాజ్‌కుమార్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ప్రిన్సిపుల్ మెజిస్ట్రేట్ సంధ్య రాణి, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి డాక్టర్ శివశంకర రెడ్డి, జిల్లా ప్రొఫెషన్ అధికారి లక్ష్మిపతి, డీఈఓలు విజేయేంద్ర రావు, పురుషోత్తం, డిఎం అండ్‌హెచ్ ఓ.డాక్టర్ ప్రభావతి దేవి, ఐసిడిఎస్ పి.నాగశైలజ పాల్గొన్నారు. సివిల్ జడ్జి కరుణ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాలల హోమ్స్, అబ్జర్వేషన్ హోమ్స్‌లో సైకాలజిస్ట్ ఉండాలని, ఈ పాఠశాలలో సెషన్స్ కండక్ట్ చేసి ఆ పిల్లల్లో మంచి మార్పు తెచ్చి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడాలన్నారు. పాఠశాలలో తల్లిదండ్రులకి పిల్లలకి అలాగే టీచర్స్ కూడా సెషన్ నిర్వహించాలని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వినతి

ప్రజాశక్తి- గంగవరం: మండలంలో 16 పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు, స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని గురువారం స్థానిక ఎంపీడీవోకి కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు స్వచ్ఛభారత్ కార్మికులకు వెంటనే బకాయి వేతనాలు ఇవ్వాలని, యూనిఫామ్, పిఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు వంటి సౌకర్యాలు అన్ని గ్రామ పంచాయతీ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు ఓబుల్ రాజు, యూనియన్ నాయకులు మల్లప్ప, కార్మికులు పాల్గొన్నారు.

రెండవ దశ రీసర్వే

పనులు పారదర్శకంగా నిర్వహించాలి

సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సగలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రెండవ దశ రీసర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ రెండవ దశ రీసర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలని, సర్వేరాళ్లు నాటే ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అసైన్మెంట్ భూముల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేసి ఇవ్వాలని, పేదలకు భూ పంపిణీ విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని అన్నారు. సమూహంగా ఉన్న సిజేఎఫ్ఎస్ భూములను వ్యక్తిగతంగా ఇవ్వడానికి సాధ్యాసాధ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. జిల్లాలో రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అసైన్మెంట్ భూములకు సంబంధించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని, మొదటి దశలో 130 గ్రామాలకు గానూ 104 గ్రామాలలో రీసర్వే సంబంధించి ఇప్పటివరకు 61,717 సర్వేరాళ్లు నాటడం జరిగిందని, మరో 58వేల సర్వేరాళ్లు నాటాల్సి ఉందని, రెండవ దశలో 105గ్రామాలకు సంబంధించి వివిధ స్థాయిలలో రీసర్వే పనులు జరుగుతున్నాయని, అత్యంత పారదర్శకంగా వేగవంతంగా ఈప్రక్రియను నిర్వహిస్తున్నామని, అసైన్మెంట్ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, పేదలకు ఇచ్చే పట్టాల విషయంలో అత్యంత జాగ్రత్త తీసుకోవడం జరుగుతుందని సిసిఎల్ఏ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ వివరించారు.

అన్ని విధాలా ఆదుకుంటున్నాం : ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: అన్ని విధాలుగాను ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మున్సిపల్ పరిధి కేవీపీఆర్ పేటలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలస్థాయి అధికారులతో కలసి ప్రతి గడపకు పర్యటించిన ఆమె నాలుగేళ్ళలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని నివాశితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవీపీఆర్ పేట సచివాలయ పరిధిలో ఇప్పటి వరకే రూ.35 లక్షల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పలు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలోని మరమగ్గ కార్మికుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మున్సిపల్ పార్టీ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు గంగాధరం, మురుగ, ఎజి సంపూర్ణమ్మాళ్, ఎజి మణి, ఎజి భాస్కర్, మెప్మా టీఎల్ఎం సునీత, హౌసింగ్ ఏఈ భాస్కర్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు బుక్‌లెట్స్ అందిస్తున్న మంత్రి ఆర్కేరోజా

చంద్రయాన్ -3 విజయంతో సంబరాలు

తడుకు పేటలో సంబరాలు

తడుకుపేటలో..

ప్రజాశక్తి- నగరి: విజయవంతమైన చంద్రయాన్ -3 ప్రాజెక్టులో నగరి రూరల్ మండలం తడుకుపేటకు చెందిన అసోసియేట్ డైరెక్టర్ కాళహస్తి కల్పన భాగం కావడంతో ఆమె స్వగ్రామం తడుకుపేటలో గురువారం సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థులు పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. చందమామని అందుకున్న అపురూప చరిత్ర సష్టించిన బందంలో మా గ్రామానికి చెందిన కల్పన ఉండటం గర్వకారణం అని,వారికి అభినందనలు తెలిపారు.

చిత్తూరుఅర్బన్: చంద్రయాన్- 3 విజయవంతంగా ప్రయోగించబడి లాండర్‌ను సురక్షితంగా దించి రోవర్ పని ప్రారంభించిన సందర్భంగా సర్ సిఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు గురువారం విజయ్ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండంట్ మమత నాథ్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం గర్వపడేలా మొదటిసారి చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలుమోపేలా చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రాంకర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గురువారం స్థానిక మిట్టూరులోని రాంకర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండీ గాంధీ విగ్రహం వరకు జాతీయ పథాకాలను చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. కరెస్పాండెట్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి జాతీయ జెండా చేత పట్టుకుని సంబరాలు నిర్వహించారు. జిల్లాపరిషత్ బాలికొన్నతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రాణి, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జీవీ రమణ ఆధ్వర్యంలో విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఎస్ఆర్‌పురంలో..

ఎస్ఆర్‌పురం: చంద్రయాన్-3 విజయవంతం భారతదేశానికి కీర్తిని అందించిందని తహశీల్దార్ లోకనాథ పిల్లై, ఎస్ఐ షేక్షావలి, ఎంపీడీవో కష్ణయ్య తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం పరిధిలో, కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, జనార్ధన్ టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యువకులు మండలం పుల్లూరు క్రాస్‌రోడ్డులో జాతీయ జెండా ఎగరవేస్తూ షార్ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.



బంగారుపాళ్యంలో..

బంగారుపాళ్యం: చంద్రాయన్-3 విజయంపై యావత్ భారత్ గర్వించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ అన్నారు. టేకుమంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాతో చంద్రయాన్- 3 విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు షంషేర్, వెన్‌రెడ్డి, రవిచంద్ర, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఇస్రోకు మద్దతుగా నినాదాలు చేస్తూ భారీ జాతీయ పతాకంతో గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం అమ్ముమాలతి, ఉపాధ్యాయులు ఆనంద్, నవనీత పాల్గొన్నారు. అలాగే మండలంలోని నోబల్ స్కూల్ విద్యా సంస్థ విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

చిత్తూరు ర్యాంకర్స్ విద్యార్థులు

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

ఎంఎల్ఏ ఆరణిశ్రీనివాసులు

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 48వ వార్డు (అరగొండ రోడ్డు) సంతపేట, ఇందిరానగర్ నుంచి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఎమ్మెల్యే స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్స్‌తో కలిసి వార్డులోనీ ఇందిరానగర్, తంగవేలు నగర్, రాజీవ్ గాంధీ నగర్, వన్ ఇయర్ స్ట్రీట్, సున్నపు స్ట్రీట్, గండ్ల స్ట్రీట్‌లోని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకునారు. అనంతరం సచివాలయానికి వెళ్లి వార్డు స్థితిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, సిసి రోడ్డు, తాగునీరు, స్ట్రీట్‌లైట్స్, కల్వర్ట్, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ లేవని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పెన్షనర్స్ అసోసియేషన్

జిల్లా కార్యర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పెన్షనర్స్ అసోషియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి రామానుజరావు సమక్షంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఆర్.మురుగానంద, ఉపాధ్యక్షులుగా శ్రీరామమూర్తి, రాజరత్నంరెడ్డి, జయరాం, కుమారవర్మ, నారాయణస్వామి, రత్నరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా దశరథ నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా ఏకాంబర నాయుడు, కోదండ నాయుడు, లక్ష్మయ్య, చంద్రశేఖర నాయుడు, నాగన్, వెంకటేష్ ఎన్నికయ్యారని తెలిపారు.

'శ్యామలమ్మ ఆరోపణలు అవాస్తవం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బైరెడ్డిపల్లిలో డిసిసిబి ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ మరిది భూమిని ఆక్రమించుకున్నట్లు శ్యామలమ్మ చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని శేషగౌడ్ విలేకరులకు తెలియజేశారు. గురువారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శేషగౌడ్ మాట్లాడుతూ ఆ ఆస్తి తమకు కుటుంబానికి సంబంధించిందని అయితే శ్యామలమ్మ కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా డిసిసిబి ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ కుటుంబంపై అవినీతి అరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అవస్తవాలు ప్రచారం చేస్తూ డిసిసిబి ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ కుటుంబ సభ్యులపై అసత్య ప్రచారం మానుకోవాలని హితవుపలికారు.

పనులను వేగవంతం చేయండి

ఏఎల్ఎస్ఓ అజయ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- సోమల: మండలంలో ఫేస్-2 నాడు- నేడు కింద మంజూరైన నిధులను పాఠశాలల్లో అభివద్ధి పనులకు సద్వినియోగం చేసి పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఏఎల్ఎస్ఓ అజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద ఉప్పరపల్లి, సూరయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివద్ధి పనులను పాఠశాల కమిటీ చైర్మన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని-2 శివరత్నమ్మ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: తమ అమూల్యమైన సేవలను అందించిన ఉపాధ్యాయులకు 49 కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాల అభివద్ధికి తోడ్పడుతూ తమ అమూల్యమైన సేవలను అందించిన ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి, గణపతి, కరుణశ్రీ, వసంతలక్ష్మీ, రాజమోహన్‌రెడ్డికి ఆత్మీయ సన్మానంతోపాటు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి, ధనుంజయులు, రెడ్డప్ప నాయుడు, బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీ బండమీద ఇళ్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి మోటర్ మరమ్మతులకు గురికావడంతో తాగునీరు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం స్థానికులు సర్పంచ్ లలిత భాస్కర్ దృష్టి సమస్యతు తీసుకురావడంతో ఆమె వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి రమేష్, నీటిపారుదల శాఖ ఏఈ తిమ్మరాజులతో మాట్లాడారు. అనంతరం జలజీవన మిషన్ నిధులతో కొత్త మోటర్ పైప్స్ , స్టార్టను అమర్చి తాగునీటి సమస్య పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లండి: ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు సమస్యలతు తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి- యాదమరి: సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం వరదరాజులపల్లి గ్రామ సచివాలయం పరిధిలో వరదాజులపల్లి, హెచ్ డబ్ల్యు పిల్లారిపెంట, కట్టకింద ఊరు, బుడిగోనిపెంట, ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయ పరిధిలోని వాలంటీర్లు, సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారికి అందించాలన్నారు. గ్రామంలో కొంతమంది పెన్షన్, జగనన్న ఇల్లు కావాలని ఎమ్మెల్యే దష్టి తీసుకెళ్లారు. బుడితిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు ఎక్స్‌ప్రెస్ హైవే అరు వరుసల రహదారిలో తమ భూములు కోల్పోయామని, నష్టపరిహారం అందించాలని కోరారు. ఆయన స్పందిస్తూ మీ సమస్యను కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని కోరారు. అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ధనంజయరెడ్డి, మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి, రవీంద్ర, మాజీ జెడ్పిటిసి కోనాపల్లి మనోహర్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, సర్పంచులు మీనా మనోజ్‌రెడ్డి, వాసుదేవ రెడ్డి, జెకె రవి, తహశీల్దార్ హనుమంతు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, ఏఈలు గుర్రప్ప,, నవీన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాయితీ ఉలవ విత్తనాలు పంపిణీ

సోమలలో..

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని 18 రైతు భరోసా కేంద్రాల పరిధిలో వేరుశనగ, విత్తనాలు వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలను 80శాతం రాయితీతో పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారి నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 రైతు భరోసాకేంద్రాల పరిధిలో 94 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు రైతులకు 80శాతం రాయితీతో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వేరుశనగ పంట వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నారని, విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు విత్తనాలు కచ్చితంగా సాగుచేయాలని దీనివల్ల భూమి ఆరోగ్యంగా ఉంటుందని, దిగుబడిని బట్టి ఆదాయం కూడా ఉంటుందని, పశువులకు మేతగా ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 కిలోల ఉలవ విత్తనాల బ్యాగు 80 శాతం రాయితీ పోను 20శాతం రైతు వాటాగా రూ.216లు చెల్లించి రైతులు తమ ఆధార్‌కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం చూపించి రైతు భరోసా కేంద్రాలలో ఆన్లైన్లో పేరు నమోదు చేసుకొని విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఉలవ విత్తనాలు విత్తవచునని మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాలలోని సిబ్బందిని సంప్రదించాలని రైతులను ఆయన కోరారు.

సోమల: వేరుశనగ పంట వేయని రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటగా ఉలవ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. మండల కేంద్రమైన సోమల రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం ఎంపీపీ ఈశ్వరయ్య, ఇరికిపెంట సర్పంచి రెడ్డప్ప, సోమల మాజీ సర్పంచి శ్రీరాములు ఆధ్వర్యంలో రైతులకు ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో..

బైరెడ్డిపల్లి: మండలంలోని రైతులకు ప్రభుత్వం 80 శాతం రాయితీతో అందిస్తున్న ఉలవ విత్తనాలను 2వ రైతు భరోసా కేంద్రంలో గురువారం ఏవో అధ్యక్షతన ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, ఎంపిపి మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ వెంకటేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, రైతులు పాల్గొన్నారు.

'కాశిరాళ్ల'లో గణితప్రజ్ఞ ధారణ కార్యక్రమం

ప్రజాశక్తి- యాదమరి: స్థానిక కే.గొల్లపల్లి హైస్కూల్ ప్లస్‌లో మంగళపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎపి.హేమా, ఎ.లహరి, కె.పూనిత్ సాయి కె.రేవతలు అమితమైన గణిత ప్రజ్ఞ ధారణ నిర్వహించడం జరిగిందనిని ప్రిన్సిపాల్ ఎపి.లలిత తెలిపారు. ఈకార్యక్రమంలో నలుగురు విద్యార్థులు 75 రెండు అంకెల సంఖ్యలను వరుసగా ఎదుటి వ్యక్తులు తెలియజేస్తే వాటిని మొదటి నుంచి, తరువాత చివరి నుంచి కూడ చూడకుండా చెప్పగలిగారన్నారు. అలాగే వాటి గుణిజాలను ఏకదాటిగా చెప్పి తన ప్రజ్ఞప్రతిభను చాటుకున్నారని తెలిపారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి గణిత అవధాని అరుణ్ శివప్రసాద్, సినీయర్ గణితోపాధ్యాయులు కనకాచారి లను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 హెచ్ఎల్ఎన్. ప్రసాద్, విశ్రాంతి ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, ఉపాధ్యాయులు భారతి, ఉష, భాస్కర్‌రెడ్డి, సుల్తాన్, మదన్ మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, విజయ కుమార్, సబిత, వాణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గణిత అవధాని అరుణ్ శివప్రసాద్‌కు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

రైతులకు తక్కువ వడ్డీకే బంగారు రుణాలు

యూనియన్ బ్యాంక్ మేనేజర్ మురళి

ప్రజాశక్తి- యాదమరి: భూములు కలిగిన వ్యవసాయ రైతులకు బంగారు రుణాలను అతి తక్కువ వడ్డీకే ఇవ్వటం జరిగిందని యాదమరి యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.మురళి తెలిపారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌లో వ్యవసాయ రైతులు కలిగిన వారికి 0.33 పైసలపై ఉన్నతస్థాయి బ్యాంకు అధికారుల ఆదేశాల మేరకు గురువారం ఒక్కరోజులోనే 91 మందికి రైతులకు కోటి 60 లక్షల రూపాయలు రుణాలను అందించినట్లు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం బ్యాంకు రుణాలు ఇంత పెద్ద మొత్తం ఒక్కరోజులోనే రైతులకు ఇవ్వడం పట్ల బ్యాంకు సిబ్బందిని ఖాతాదారుల అభినందించారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి బ్యాంకు అందించే సబ్సిడీకి అర్హులవుతారని తెలిపారు. బ్యాంకు సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేయడంతోనే రుణాలు అందించడం సాధ్యమైందని మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సి.కిషోర్, ఫీల్డ్ ఆఫీసర్ టీఎస్.నరేష్, క్యాషియర్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ భువన, గోల్డ్ అప్రైజర్ భాస్కర్, గౌతమ్, బ్యాంకు మిత్రలు చంద్రేష్, పార్థిబన్, విశ్వనాథన్, బాలాజీ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై పలమనేరు రూరల్ మండలంలోని ఫకీర్‌పల్లి గ్రామంలోని రైతు సుబ్రమణ్యంరెడ్డి మామిడి తోటలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా ఉద్యానఅధికారి డాక్టర్ డి.మధుసూదన్‌రెడ్డి, శాస్త్రవేత్త రెడ్డిరాం, డాట్ సెంటర్ సిబ్బంది మామిడి పంటలో పాటించాల్సిన యాజమాన్యపద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన, రైతులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు శాస్త్రవేత్తల సూచన

సోమల :మామిడి తోటలు కలిగిన రైతులు అపోహలను వీడి ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విధానాలను పాటిస్తే అధిక దిగుబడులను సాధించడమే గాక లాభాలను కూడా పొందవచ్చునని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సదుం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు మందిరంలో మామిడి రైతులతో ఒక్కరోజు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రెడ్డి రాము, రాఘవేంద్ర, ఉద్యాన అధికారి సంతోషి కుమారి, రైతులు పాల్గొన్నారు.

సోమలలో మామిడి తోటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రాజీమార్గమే ఉత్తమం :ఎస్సై

ప్రజాశక్తి- సోమల: సమాజంలో భార్యాభర్తలు, ఇతర కుటుంబ సభ్యులు మధ్య ఏర్పడే చిన్నచిన్న గొడవలు తగాదాల వల్ల పోలీసు కేసుల వరకు వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి అటు ఆర్థికంగా, ఇటు కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా ఉండాలంటే రాజీమార్గంతో జీవితాలను సుఖమయం చేసుకోవాలని సోమల ఎస్సై వెంకట నరసింహులు అన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జి ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల 9వ తేదీ నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమంలో మండలంలోని పలు కేసులకు సంబంధించి ఇప్పటివరకు ఆరు కేసులలో ఇరు వర్గాలతో మాట్లాడి రాజీ మార్గంలో వెళ్లే విధంగా ఒప్పించడం జరిగిందని, వీరిని లోక్ అదాలత్‌లో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఇదే క్రమంలో పలువురికి లోక్ అదాలత్ గురించి తెలియజేసి రాజీమార్గం వెళ్లే విధంగా వారిని ఒప్పించడం జరిగిందని తెలిపారు.

పశు వైద్యశిబిరం విజయవంతం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ గురికానివారి పల్లెలో గురువారం ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారిని చందన ప్రియ ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో 73 పశువులకు ముద్ద చర్మవ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగింది. అలాగే 20 దూడలకు నట్టలనివారణ మందు త్రాపించడం, గర్భకోసవ్యాధి సమస్యలతో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. ఈ పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్ గంగయ్య ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లె సర్పంచ్ కె.గంగయ్య గురువారం ఎంపీడీవో శ్రీదేవి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ గంగయ్యను వైసీపీ మండల వైస్ ఎంపీపీ బేబీ, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, పుష్పరాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట రెడ్డి, నేతలు రమేష్ రెడ్డి, దేవరాజులు నాయుడు, హరిబాబు, చంద్రబాబు పూలమాలవేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టీడీపీ తరపున జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నెల్లేపల్లె మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం, వెంకటేష్ యాదవ్, వెంకటపతిరెడ్డి, తుకారాంరెడ్డి, జయరాంరెడ్డిలు శాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.

ఎంబిబిఎస్‌లో 50 శాతం కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జీవో నెంబర్ 107,108 తీసుకురావడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు మెడిసన్ చదువుకు దూరం అయ్యే పరిస్థితి వచ్చిందని మెడిసన్ సీట్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ , బీసి విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని టిఎన్ఎస్ఎఫ్ నియోకవర్గ అధ్యక్షులు ప్రభుతేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్ కోటాలో సీట్లు కల్పించాలని, అగ్రవర్ణంలో ఉండే పేదలకు ఈడబ్ల్యూఎస్ విధానంలో 10శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలుగు నాడు విద్యార్థి సమైక్య కోరుతున్నట్లు తెలిపారు.

సైకిల్ యాత్రకు అపూర్వ స్పందన

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని గుడిపల్లి పంచాయతీ కాడేపల్లి గ్రామ పురవీధుల్లో గురువారం టిడిపి సైకిల్‌యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సైకిల్ యాత్రలో వచ్చిన యువతకు అడుగడుగునా గ్రామస్తులు హారతులు పడుతూ స్వాగతం పలికారు. లక్ష ఓట్ల మోజార్టీ లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుడిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు జి.మంజునాథ్ తెలిపారు. అనంతరం పోగరుపల్లి, సంగనపల్లి గ్రామపంచాయతీలో సైకిల్ యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో బేటప్ప నాయుడు, చంద్రశేఖర్, హేమంబర్ గౌడు, సురేష్, అమరేష్, గజేంద్ర, యుగంధర్‌రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా వారోత్సవాలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా వారోత్సవాలను తెలుగుశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మలిపి - ఉపాధి అవకాశాలపై తెలుగుశాఖ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ప్రొఫెసర్ డాక్టర్ డి.కృష్ణానంద మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషలకు మూలం సంస్కృత భాష అని, ఈ భాషలో సాహిత్య రూపంలో ఉండే సంప్రదాయాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ సంస్కృతిని బ్రతికించడానికి ఈ లిపి అధ్యయనం అవసరమన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉండే ఈ లిపిని ఎంచుకుని భవిష్యత్తుని అందంగా మార్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ నెలరోజుల్లో కోర్సు నేర్చుకునే సౌకర్యం ఉందని, ఇటువంటి కోర్సులను నేర్చుకునే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ భీమ మోహన్‌రావు, అధ్యాపకులు చంద్రబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని

'ప్రజాసంక్షేమ యాత్ర'

ప్రజాశక్తి- పుంగనూరు: రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్రెడ్డి సీఎం కావాలని రాష్ట్ర వైసీపీ నాయకుడు జిలాని బాష ప్రజా సంక్షేమ యాత్రను చేపట్టారని ఇది విజయవంతం కావాలని పుంగనూరు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాష అన్నారు. మార్కాపురం నుండి చేపట్టిన ప్రజాసంక్షేమ యాత్ర గురువారం పుంగనూరుకు చేరుకున్న సందర్భంగా వైసీపీ నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిలాని బాష మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల అభివద్ధి చెందిందని, ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ పథకాలు ఏదో ఒక రకంగా అందుతున్నాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర జానపద, సాంస్కతిక కళలు ఛైర్మన్ కొండవీటి నాగభూషణంని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ ఎండి రంతుల్లా, కౌన్సిలర్ కొండవీటి నటరాజ , తదితరులుపాల్గొన్నారు.

సాహితీవేత్త తుమ్మపూడికి ఘన నివాళి

ప్రజాశక్తి- గుడిపల్లి: ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు, ద్రవిడ వర్శిటీ ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు ఈనెల 24వ తేదీన మరణించారు. ఆయన మృతిపట్ల వర్శిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో సంతాప సభను గురువారం నిర్వహించి ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్త తుమ్మపూడి కోటేశ్వరరావు మరణం చాలా బాధాకరమని, ఆయన మరణం సాహిత్యలోకానికి తీరని లోటని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఏకె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ద్రవిడ వర్శిటీలో ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు కొంతకాలం పాటు పనిచేశారని గుర్తు చేశారని, ఆయన ఆముక్తమాల్యదను అవపోశన పట్టిన మహావ్యక్తి అని కొనియాడారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు ఆయన్ను మనం స్మరించుకుంటూనే ఉంటామన్నారు. అనంతరం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య వి.పళని, ఆచార్య కె.శ్రీదేవి, ఆచార్య అరవింద్ కుమార్, వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులను

ప్రజాకోర్టులో ఎదుర్కొంటాం

ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు

ప్రజాశక్తి- వికోట: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై బనాయిస్తున్న తప్పుడు కేసులను ప్రజాకోర్టులో ఎదుర్కొంటామని పలమనేరు ఏఎంసి మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు తెలిపారు. మండల కేంద్రమైన వికోటలోని ఎన్టీఆర్ కూడలిలో గురువారం టిడిపి నేతలు కార్యకర్తలు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతులను అణగదొక్కేందుకు ఈ ప్రభుత్వం పోలీసులను పావులుగా వాడుకుని అక్రమ కేసులు బనాయిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పుంగనూరు సంఘటనలో కేసులతో ఎలాంటి సంబంధం లేని వీకోట పార్టీ ముఖ్యనేతలపై పుంగనూరులో అక్రమకేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణం కేసులతో సంబంధం లేని వాళ్లపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వ చర్యలను గమనిస్తున్నారని త్వరలోనే వారికి బుద్ధి చెప్పే రోజులు సమీపించాయన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, నేతలు సతీష్ నాయుడు, మునిరత్నం, గుణ, నాగభూషణం, పాల్గొన్నారు.